
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 11, డిసెంబర్ 2025 16 పేజీలు

యాదాద్రి భువనగిరి బ్యూరో, నడిగూడెం,(సూర్యాపేట), ప్రభాతవార్త

నేడే తొలి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమయ్యే ఓటింగ్ మధ్యాహ్నం ఒకటిగంటకు ముగియనుంది. ఫలితాలు అదే రోజు మధ్యాహ్నం రెండు గంటల తర్వాత గ్రామస్థాయిలో వెలువడతాయి. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో నిన్న సాయంత్రం ప్రచారం పూర్తిగా ఆగిపోయి, పోలింగ్ సిబ్బంది రాత్రికి గ్రామాలకు చేరుకున్నారు. చాలాచోట్ల బహుళ భద్రతా ఏర్పాట్లు, వెబ్‌కాస్టింగ్‌తో అధికార యంత్రాంగం పకడ్బందీ నియంత్రణలో ఉంది.



# నేడే పోలింగ్



- తొలి విడత ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో 585 గ్రామ పంచాయతీలకు 1,858 మంది అభ్యర్థులు పోటీ, 4,776 వార్డు స్థానాలకు 11,367 మంది అభ్యర్థులు పోటీ
- ఒకరికొకరు పోటీపడి తాయిలాల పంపిణీ
- అభ్యర్థుల్లో గుండెల్లో లబ్ డబ్
- పంపకాలపైననే ఆశలన్నీ
- ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్
- మధ్యాహ్నం రెండు గంటల తర్వాత వెలువడనున్న ఫలితాలు
- గ్రామాలకు చేరుకున్న పోలింగ్ సిబ్బంది
- మూడు విడతల్లో ఉమ్మడి నల్గొండ జిల్లాలో 186 గ్రామపంచాయతీలు, 27 16 వార్డులు ఏకగ్రీవం
- గతంతో పోలిస్తే గణనీయంగా తగ్గిన ఏకగ్రీవాలు

వివరాలు 2 లో..






## గ్రామాలకు పోలింగ్ సామాగ్రితో చేరుకున్న ఎన్నికల సిబ్బంది

**తొలి విడతలో భారీ పోటీ ...**

ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో మొత్తం 585 గ్రామపంచాయతీలకు 1858 మంది సర్పంచ్ అభ్యర్థులు, అలాగే 4776 వార్డు స్థానాలకు 11,367 మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు. ఒక్కో గ్రామంలో అభ్యర్థుల చురుకుదనం, వర్గీకరణలు, స్థానిక రాజకీయ సమీకరణలు పోటీలో తీవ్రతను మరింత పెంచాయి.చాలా గ్రామాలలో తాయిలాల పంపిణీ, రాత్రివేళ గుంపులుగా సంచరించిన నాయకుల కదలికలు, ఓటర్లను ఆకర్షించే చివరి నిమిష విన్యాసాలు కొనసాగినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం.సర్పంచ్ అభ్యర్థులంతా నిన్న రాత్రి ఆలస్యంగా వరకు 'ఛాన్స్ ఎవరిదంటేపంపకాలపైనే ఆధారపడి ఉంద్నదటూ ఆందోళనలో గడిపారని గ్రామస్థాయి చర్చలతో స్పష్టమైంది.

**గ్రామాలకు చేరుకున్న పోలింగ్ సిబ్బంది ..**



2 లో..

# ఆధునిక దేవాలయానికి ఏడు వసంతాలు పూర్తి

## ఏడు దశాబ్దాల తెలుగు ప్రజల గుండె చప్పుడు సాగర్ ప్రాజెక్ట్

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త డిసెంబర్ 10**

నాగార్జున సాగర్ ప్రాజెక్టు కేవలం చరిత్ర తో కాకుండా,ఇది భవిష్యత్తుకు ఒకమార్గదర్శకం1955 డిసెంబర్ 10న పునాది పడిన నాగార్జున సాగర్ ప్రాజెక్టు 70 ఏళ్ల పూర్తి చేసుకుని గురువారం నాటికి 71వ వసంతంలోకి అడుగుపెడుతోంది,నందికొండ వద్ద కృష్ణమ్మ ఒడిలో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగింది.అప్పటి ప్రధాని నెహ్రూ వేసిన పునాది రాయి,నేడు రెండు తెలుగు రాష్ట్రాలకు వెలుగునిచ్చే జలధారగా మారింది,నాడు సాగర్ నిర్మాణాన్ని ఒక యజ్ఞంలా భావించి పూర్తి చేశారు.ఇది కేవలం ఒక ఆనకట్ట కాదు రెండు రాష్ట్రాల వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను బలంగా నిలబెట్టిన గణాంక విజయం,ఏడు దశాబ్దాల పాటు సాగర్ నెరవేర్చిన లక్ష్యాలు సాగు,తాగు,విద్యుత్ అవసరాలను తీర్చడంలో సాగర్ ప్రాముఖ్యత స్పష్టమవుతుంది,

### విధులు నిర్వహించే సిబ్బందికి మూడవ విడత

# ర్యాండ్ మైజేషన్ నిర్వహణ



2 లో..

## ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు కొర్ర లక్ష్మి

**నల్గొండ, ప్రభాతవార్త, డిసెంబర్ 10**

మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న దేవరకొండ డివిజన్లోని 9 మండలాలలో విధులు నిర్వహించే సిబ్బంది ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు కోర్రా లక్ష్మీ సమక్షంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో నిర్వహించడం జరిగింది. చందంపేట, చింతపల్లి, దేవరకొండ, గుడిపల్లి ,గుండ్లపల్లి, గుర్రంపోడు, కొండమల్లేపల్లి, నేరేడుగోమ్ము, మండలాలలోని 2206 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకుగాను 2647 మంది పిఓలు ,2959 మంది ఓపిఓలను విధులకు నియమించడం జరిగింది. వీరికి సంబంధించి రెండవ విడత ర్యాండమైజేషన్ నిర్వహించడం జరిగింది.

# నేడే పోలింగ్

**(మొదటి పేజీ తరువాయి..)**

పోలింగ్ సామాగ్రితో ఎన్నికల సిబ్బంది బాక్సు లు,బ్యాలెట్ పత్రాలతో గ్రామాలకు చేరుకుని ఏర్పాట్లు పూర్తి చేశారు.అధికారులు ప్రతి పోలింగ్ కేంద్రంలో భద్రతా సిబ్బందిని మోహరించి సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచారు. ఇది ఇలా ఉంటే ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని 1782 గ్రామపంచాయతీలకు, 15586 వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. ఇందులో నల్గొండ జిల్లాలో 869 గ్రామపంచాయతీలకు 7494 వార్డులకు, సూర్యాపేట జిల్లాలో 427గ్రామపంచాయతీలకు 4388 వార్డు స్థానాలకు ,యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామపంచాయతీ స్థానాలకు 370 4 వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ ప్రక్రియ కొనసాగుతుంది. ఇదిలా ఉండగా ఏకగ్రీవం అయిన సర్పంచి వార్డు స్థానాలు మినహాయించి ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో తొలి విడత 585 గ్రామపంచాయతీల్లో ఎన్నికలు జరుగుతుండగా 1858 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. 4776 వార్డు స్థానాలకు గాను 11367 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఇందులో నల్గొండ జిల్లాలో 296 సర్పంచ్ స్థానాలకు గాను 988 మంది అభ్యర్థులు, 24 95 వార్డు స్థానాలకు గాను 6020మందిఅభ్యర్థులు ,సూర్యాపేట జిల్లాలో 152 సర్పంచ్ స్థానాలకు గాను 473 మంది అభ్యర్థులు, 1241 వార్డు స్థానాలకు గాను 2911 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అదే యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 137 సర్పంచ్ స్థానాలకుగాను 397 మంది అభ్యర్థులు, 1040 వార్డు స్థానాలకు గాను 2436 మంది చొప్పున అభ్యర్థులు పోటీ పడుతున్నారు.

**ఏకగ్రీవాలు తగ్గుముఖం ..**

మూడు విడతలలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో 186 గ్రామపంచాయతీలు, 2716 వార్డులు మాత్రమే ఏకగ్రీవం కావడం ప్రత్యేక లక్షణం.ఇది గత ఎన్నికలతో పోలిస్తే గణనీయంగా తక్కువ.2019 జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారుగా 242 గ్రామాలు ఏకగ్రీవ ఎన్నికైతే ప్రస్తుతం ఆ సంఖ్య కేవలం 186 స్థానాలకే పరిమితమైంది . ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో మూడు విడతలుగా జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా ఉమ్మడి జిల్లాలో 176 మంది సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అందులో నల్గొండ జిల్లాలో 98 మంది ,సూర్యాపేట జిల్లాలో 52 మంది, యాదాద్రి భువనగిరి జిల్లాలో 36 మంది సర్పంచ్ లు ఏకగ్రీవంగా ఎన్నిక అయినారు. అంతకుముందు ఎన్నికల్లో ఎక్కువ ప్రాంతాల్లో కలహాల నివారణ కోసం ఏకగ్రీవాల ఒత్తిడి ఎక్కువగా ఉండేది. ఈసారి ఆ ఒత్తిడి తగ్గినట్టు కనిపిస్తోంది.ఏకగ్రీవాలు తగ్గడం ప్రజాస్వామ్య బలం పెరుగుతుందని పలువురు అధికారులు, విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**అధికారుల పకడ్బందీ ఏర్పాట్లు ..**

పోలింగ్ సమయంలో చట్టవ్యవస్థను కాపాడేందుకు అదనపు పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. డ్రోన్ పర్యవేక్షణతో పాటు 14 కి పైగా కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరలన్నీ పర్యవేక్షణ ఏర్పాటు చేశారు.ఎక్కడైనా నకిలీ ఓటింగ్, గుంపులుగా ఓటింగ్ ప్రయత్నాలు జరగకుండా కఠినంగా వ్యవహరించే పరిస్థితి లేకపోలేదు.గ్రామాల్లో వాహనాల తనిఖీలతో డబ్బు, మద్యం పంపకాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు.అధికారులు ముందుగానే గ్రామ పెద్దలతో, అభ్యర్థులతో సమావేశమై శాంతియుత వాతావరణం ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు.

**అభ్యర్థుల్లో ఆందోళన...**

ఉదయం నుంచే మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు రావచ్చని అంచనా.ఇక అభ్యర్థులు మాత్రం చివరి గంట వరకు ఎవరిదో స్పష్టంగా చెప్పలేని పోలింగ్' అంటూ సందిగ్ధంలో ఉన్నారు.

**మధ్యాహ్నం రెండు గంటల తర్వాతే ఫలితాలు ..**

ఓటింగ్ ఒక్క గంట మధ్యాహ్నానికి ముగిసిన వెంటనే కౌంటింగ్ ప్రారంభం అవుతుంది.పత్రాల లెక్కింపులో ప్రతి ఓటు కీలకం కావడంతో అభ్యర్థులు, మద్దతుదారులు కేంద్రాల వద్ద భారీగా గుమిగూడే అవకాశం ఉంది.కొన్ని గ్రామాల్లో ఫలితాలపై పందాలు, అంచనాలు ఇప్పటికే చురుగ్గా సాగుతున్నాయి.

# ఎన్నికల సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలింపు



కలెక్టర్ జితేష్ వి పాటిల్



**బూర్గంపహాడ్, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ మండలంలోని గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల సామాగ్రిని సెక్టార్లవారీగా సంబంధిత పోలింగ్ స్టేషన్లకు భద్రత నడుమ సిబ్బందిని తరలించడం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.బుధవారం బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సాధారణ గ్రామపంచాయతీ సర్పంచ్,వార్డ్ మెంబర్ల ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ వేరువేరుగా సందర్శించి గ్రామపంచాయతీ ఎన్నికల విధులలో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చి వారి వారి పోలింగ్ స్టేషన్ లకు పంపిన అనంతరం ఆయన మాట్లాడుతూ బూర్గంపహాడ్ మండలంలో 18 గ్రామపంచాయతీల సర్పంచుల ఎన్నికలకు గాను ఐదు సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరగగా 13 గ్రామపంచాయతీలకు 48 మంది సర్పంచ్ పదవికి నామినేషన్లు వేసి బరిలో ఉన్నారని, అలాగే 182 వార్డులకు 57 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నుకోగా 125 వార్డులకు 308 మంది వార్డ్ మెంబర్ గా బరిలో నిలుచున్నారని అన్నారు. గురువారం నాడు జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా పోలింగ్ స్టేషనులకు ప్రత్యేక పోలీస్ భద్రత నడుమ పూర్తిస్థాయి సెక్యూరిటీతో ఆయా సెక్టార్లకు పోలింగ్ సామాగ్రి పంపించడం జరిగిందని అన్నారు. ప్రతి సెక్టార్ రూటుల వారీగా పోలింగ్ స్టేషన్లను బట్టి సిబ్బందిని చేరవేయడానికి ప్రత్యేక బస్సు లను ఏర్పాటు చేసి పదిమంది రూట్ ఆఫీసర్లను ఏర్పాటు చేయడం జరిగిందని,165 పోలింగ్ స్టేషన్లకు గాను 04 మంది జోనల్ అధికారులను , 165 పోలింగ్ స్టేషన్లకు 165 పిఓలు,240 ఓపిఓ లు రిజర్వ్‌గా 30 మంది పోలింగ్ సిబ్బందిని కూడా నియమించడం జరిగిందని అన్నారు. ఎన్నికల విధులకు వెళ్లే పోలింగ్ స్టేషన్ల సిబ్బందికి చలికాలాన్ని దృష్టిలో పెట్టుకొని వారికి అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, అలాగే పోలింగ్ స్టేషన్లలో కరెంటు, మంచినీటి సౌకర్యం, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని, పోలింగ్ స్టేషన్లలో నియమించబడ్డ సిబ్బందికి ముందుగా పోలింగ్ మెటీరియల్ ఇవ్వడం జరిగిందని, వారు సామాగ్రి సరి చూసుకున్న అనంతరం పంచాయతీ రాజ్ జిల్లా రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు, సహాయ ఎన్నికల అధికారి జమలారెడ్డి సమక్షంలో పోలీస్ స్టేషన్ నుండి బ్యాలెట్ బాక్సు లు తీసుకొని వచ్చి పోలింగ్ సిబ్బందికి అందించడం జరిగిందని అన్నారు.ప్రతి పోలింగ్ స్టేషన్లో పోలింగ్ సిబ్బందికి అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, సంబంధిత పోలింగ్ సిబ్బంది వారి వారి పోలింగ్ స్టేషన్లకు చేరుకున్న తర్వాత 11 వ తేదీనాడు ఉదయం 7 గంటలకు జరిగే ఓటింగ్ ప్రక్రియకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పదో తేదీ సాయంత్రం వరకు పూర్తి చేసుకోవాలని, 11 వ తేదీ ఉదయం సెక్టరల్ ఆఫీసర్లు, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ కు సిల్ వేసి ఉదయం 7 గంటలకు ఓటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని, మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ అయిపోయే సమయంలో ఓటర్లు గనక ఉంటే ప్రత్యేకంగా తయారు చేసిన స్లిప్పులను అందించి ఓటింగ్ ప్రక్రియ అయిపోగానే సామాన్లన్నీ జాగ్రత్తగా తీసుకొని భద్రత నడుమ రూట్ ఆఫీసర్ల సమక్షంలో తిరిగి తీసుకురావాలని అన్నారు. పోలింగ్ సిబ్బందికి ఏ చిన్న సమస్య వచ్చినా సొంతంగా నిర్ణయం తీసుకోవద్దని, ఏ సమస్య ఉన్న సంబంధిత రూట్ అధికారికి, ఏఆర్ఓకి తెలియజేయాలని అన్నారు. పోలింగ్ ఏజెంట్ల ద్వారా టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓటు గురించి సమస్య వస్తే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కరించుకోవాలని అన్నారు. ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైన దగ్గరనుండి అన్ని పోలింగ్ స్టేషన్ ల నుండి గంటకు ఒకసారి పోలింగ్ సరళిని తప్పనిసరిగా ఏఆర్ఓకి తెలియజేయాలని అన్నారు. పోలింగ్ సెక్టరల్ అధికారుల నుండి మొదలుకొని పిఓ, ఓపిఓలు పోలింగ్ స్టేషన్లో వివిధ పనులకు నియమించిన సిబ్బంది అందరూ కలిసికట్టుగా ఉండి గ్రామపంచాయతీ పోలింగ్ ప్రక్రియ ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ తాసిల్దార్ ప్రసాద్,ఎంపీఓ బాలయ్య, టి వో టి లు భాస్కర్, మోహన్, ఆర్ఐలు, రెవెన్యూ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శోభాయమానంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం శోభాయమానంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరిం చారు. కళ్యాణతంతులో శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహ వాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్ర ధారణ, కంకణ ధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుము హూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు.

# ఆధునిక దేవాలయానికి ఏడు వసంతాలు పూర్తి

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థం 312 టీఎంసీలు.

ఆయకట్టు,కుడి,ఎడమ కాలువల ద్వారా నేరుగా కృష్ణమ్మ జలాలను రాజకీయాలకు అతీతంగా వివాదాలకు తావు లేకుండా సమర్థవంతంగా ప్రణాళికాబద్ధంగా 22 లక్షల ఎకరాలకు సాగునీరు,అందిస్తుంది, సాగర్ అద్భుత నిర్మాణంఅది రాళ్లు,సిమెంట్,ఇసుకతో కట్టిన ఆనకట్ట మాత్రమే కాదు,లక్షలాది మంది శ్రమజీవుల కష్టంతో నిర్మించిన అద్భుత నిర్మాణం,కరువు కోరల్లో చిక్కుకున్న తెలుగు నేలకు ఊపిరి పోసిన సంజీవనిగ మన నాగార్జున సాగర్ ప్రాజెక్టును భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఆధునిక దేవాలయం గా అభివర్ణించిన ఈ మహా కట్టడం, అప్పట్లో ఆధునిక యంత్రాలు పెద్దగా లేని ఆ రోజుల్లో సుమారు 50 వేల మందికి పైగా కార్మికులు,ఇంజనీర్లు రేయింబవళ్లు శ్రమించారు.మనుషుల చేతులతో,తట్టలతో మోసి కట్టిన ఈ డ్యామ్ మానవ సంకల్పానికి నిలువెత్తు నిదర్శనం.అన్నపూర్ణకు ఆధారం కుడి,ఎడమ కాలువల ద్వారా నల్గొండ,సూర్యాపేట, ఖమ్మం,కృష్ణా,గుంటూరు,ప్రకాశం జిల్లాల్లోని బీడు భూములను పచ్చని మాగాణులుగా మార్చి అద్భుత పుణ్య దేవాలయంగా ఎర్రిజల్లింది.

# విధులు నిర్వహించే సిబ్బందికి మూడవ విడత ర్యాండ్ మైజేషన్ నిర్వహణ

**(మొదటి పేజీ తరువాయి..)**

జిల్లా సాధారణ పరిశీలకురాలు సమ్మతితో ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో పాటు, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు, దేవరకొండ ఆర్ డివో రమణారెడ్డి, డీఈఓ బిక్షపతి ,నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్,ఈ డి ఎం దుర్గా రావు, ఎన్ఐసి అధికారి ప్రేమ్ తదితరులు ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు.

# పోలింగ్ ఏర్పాటు పూర్తి

**తుంగతుర్తి. డిసెంబర్ 10. ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ నిర్వహించబడుతుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారిశేష్ కుమార్ తెలిపారు. తుంగతుర్తి మండలంలో మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా గ్రామాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సు లు, ఎన్నికల స్టేషనరీ వారికి కేటాయించిన వాహనాల్లో పంపిణీ చేశారు. మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీలకు 218 బూతులు, ఐదు జోన్లు ,ఐదు రూట్లు, 260మంది పిఓలు,338 ఓపివోలు , 20 బస్సులు ,ఆరు తుఫాన్లు తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సెక్టోరియల్ అధికారులు పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రిని చేర్చారు. ఒక్కో కేంద్రానికి మైక్రో అబ్జర్వర్, సెక్టోరియ ల్ అధికారి తో పాటు పిఓ, ఓపివో లు పోలీస్ సిబ్బందిని కేటాయించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించినట్లు ఓటర్లు రాజకీయ పార్టీలు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని పోలీస్ అధికారులు ప్రజలను కోరారు.

# లింగంపల్లిలో కాంగ్రెస్ నేతల దాడిలో బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త మృతి

### రాళ్లు కర్రలతో దాడులకు దిగిన వైనం
### మరో 15 మందికి తీవ్ర గాయాలు,
### ఆస్పత్రికి తరలింపు

**నూతనకల్ ..డిసెంబర్ 10 ప్రభాత వార్త.** బిఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ కార్యకర్తలు కర్రలు రాళ్లతో దాడి చేయడంతో బిఆర్ఎస్ కార్యకర్త ఉప్పుల మల్లయ్య( 55) మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక సర్పంచ్ ఎన్నికలలో భాగంగా మృతుడు యొక్క కోడలు టిఆర్ఎస్ పార్టీ తరపున వార్డు మెంబర్గా పోటీ చేస్తుంది, కాగా బుధవారం సాయంత్రం ఐదు గంటలకు ప్రచారం ముగిసింది, దీంతో రాత్రి తమ పార్టీ కి చెందిన కార్యకర్తలకు డబ్బులు మద్యం పంపిణీ చేసి ప్రలోభాలకు గురిచేస్తున్నారని ఒకరిపై ఒకరు ఆరోపించుకున్నారు, ఈ క్రమంలో ఇరు పార్టీలకు చెందిన నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు , ప్రతి ఆరోపణలు చేసుకుంటూ తోపులాటలకు దిగారు, ఇరు పార్టీలకు చెందిన నాయకులు వాగ్వాదం చేసుకుంటూ దాడులకు దిగారు, దీంతో కాంగ్రెస్ కార్యకర్తలు రాళ్లు కర్రలతో బిఆర్ఎస్ కార్యకర్తలపై దాడులకు దిగడంతో బిఆర్ఎస్ కార్యకర్త ఉప్పుల మల్లయ్య తలపై కర్రలు, రాళ్లు, ఆయుధాలతో దాడి చేశారు తల పై తగలడంతో తీవ్ర



గాయాలే రక్తస్రావం జరిగింది, దీంతో అతడిని హైదరాబాద్ ఆస్పత్రికి తరలిస్తుండగా చనిపోయారు, ఈ దాడుల్లో బిఆర్ఎస్ పార్టీకి చెందిన మండల పార్టీ అధ్యక్షుడు మల్లయ్య తో పాటు మరో 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి ప్రస్తుతం వీరు సూర్యాపేట ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు, మృతుడికి భార్య ఒక కూతురు కుమారుడు ఉన్నారు, విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గ్రామాన్ని తమ ఆధీనంలోకి తీసుకొని ఎలాంటి హింసాత్మక సంఘటనలు జరగకుండా పహారా కాస్తున్నారు . పోస్టుమార్టం నిమిత్తం లింగంపల్లి గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు

# ఇద్దరు మహిళ మావోయిస్టులు లొంగబాటు

### ములుగు జిల్లాలో మావోయిస్టు కార్యకలాపాలకు మరో దెబ్బ.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** ములుగు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఆదివాసీ యువత అభివృద్ధి, శ్రేయస్సు కోసం కొనసాగుతున్న "పోరాటం కన్న ఊరు మిన్న – మన ఊరికి తిరిగి రండి" అవగాహన కార్యక్రమం ప్రభావంతో, నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు మహిళా సభ్యులు తమ మావోయిస్టు పార్టీ జీవనాన్ని వదిలి బయటకు వచ్చారు. లొంగిపోయిన సభ్యుల వివరాలు మడకం మల్లి(20)జబ్బగట్ట, చింతల్నార్ పోలీస్ స్టేషన్ పరిధి, సుక్మా జిల్లా, ఛత్తీస్‌గఢ్,ఓయం రామే(21) జోజూరు గ్రామం, గంగోల్‌తే పోలీస్ స్టేషన్ పరిధి, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్.స్వచ్ఛందంగా జన జీవన స్రవంతిలోకి లొంగిపోయిన ఈ ఇద్దరు మహిళలు గతంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ పరిధిలో ఆకాష్ దళంలో పార్టీ మెంబర్స్‌గా పనిచేసినట్లు పోలీసులు తెలిపారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపిఎస్ సమక్షంలో జరిగిన ఈ ఆత్మసర్పణ జిల్లా పోలీసు వ్యవస్థకు, శాంతి ప్రియ సమాజానికి మరో విజయాన్ని అందించింది. మావోయిస్టు పార్టీ జీవితంలో ఎదుర్కొంటున్న కష్టాలు, నాయకత్వంపై విసుగు, ప్రభుత్వ పునర్వసతి పథకాలపై అవగాహన వీరిని జనజీవన స్రవంతిలోకి రావడానికి ప్రేరేపించాయని అధికారులు పేర్కొన్నారు. మావోయిస్టుల నిష్క్రమణను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉత్తమ పునరావాస విధానం మేరకు, లొంగిన వారికి వెంటనే 25వేలు ఆర్థిక సహాయం జిల్లాలోని ఘనతవహించిన ఎస్పీ చే అంద జేయబడింది. పునరావాసం, వైద్య సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పన వంటి అన్ని సౌకర్యాలు ప్రభుత్వం తరపున నిరంతరం అందించబడతాయని కూడా వెల్లడించారు. ఈ ఏడాది ఇప్పటివరకు ములుగు





జిల్లాలో 87 మంది మావోయిస్టుల జనజీవన స్రవంతిలోకి కలిసిపోయారని జనవరి 2025 నుంచి ఇప్పటివరకు ఈ ఇద్దరితో కలిపి ములుగు జిల్లాలో మొత్తం 87 మంది మావోయిస్టులు అడవి బాట విడిచి బయటకు వచ్చారు.సంస్థ బలహీనపడటం, ఎడతెరిపి లేని పోలీసు కమ్యూనిటీ అవుట్‌రీచ్, గ్రామ స్థాయిలో జరుగుతున్న విశ్వాస నిర్మాణ చర్యలు ఇవన్నీ కలిపి మావోయిస్టు నిర్మూలనలో ములుగు జిల్లా ముందంజలో నిలుస్తోంది. సమాజంలోకి తిరిగి రావాలని పిలుపు ప్రభుత్వ పథకాల సహాయంతో, కుటుంబ సభ్యుల మద్దతుతో కొత్త జీవితం ప్రారంభించేందుకు ముందుకు వస్తున్న మావోయిస్టులకు అన్ని విధాల సహకారం లభిస్తోందని పోలీసులు తెలిపారు. ఇంకా భూగర్భంలో ఉన్న మావోయిస్టు సభ్యులు కూడా తమ కుటుంబాలు, స్నేహితుల ద్వారా శాంతియుత జీవితంలోకి రావాలని ములుగు జిల్లా పోలీసులు పిలుపునిచ్చారు.

# శాంతియుతంగా ఎన్నికల నిర్వహణే లక్ష్యం

### జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపీఎస్.
### మొదటి విడత పంచాయితీ పోలింగ్‌కు కట్టుదిట్టమైన
### పోలీస్ బందోబస్త్.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** గ్రామ పంచాయతీ మొదటి విడత పోలింగ్ సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపిఎస్ అన్నారు.ములుగు జిల్లా పరిధిలో జరగబోయే మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికలు శాంతియుతంగా,నిష్పక్షపాతంగా సాగేందుకు విస్తృతమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు, ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని తెలిపారు. కంట్రోల్ రూమ్, క్విక్ రెస్పాన్స్ టీమ్స్, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద స్ట్రైకింగ్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌లు సిద్ధంగా ఉన్నాయని, పోలీస్ పికెట్‌లు, మొబైల్ ప్యాట్రోలింగ్ ఏర్పాటు చేశాం అని తెలిపారు. గుంపులుగా తిరగడం, గొడవలకు, బెదిరింపులకు, దాడులకు పాల్పడడం, డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీ, ఓటర్లను ప్రభావితం చేసే చర్యలకి పాల్పడడం నిబంధనలకు విరుద్ధం, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు శాంతియుతంగా, ధైర్యంగా స్వేచ్ఛాయుత వాతావరణం లో తమ ఓటు హక్కు వినియోగించుటకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల సమయంలో పోలీస్ అధికారులు గ్రామాల్లో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ, పోలీస్ కేంద్రాలు, ఇతర ప్రాంతాల్లో గుంపులుగా లేకుండా జాగ్రత్తపడాలన్నారు.ఓట్ల లెక్కింపు సమయంలో పోలీస్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు బందోబస్తు చర్యలు చేయాలన్నారు పోలింగ్ కేంద్రాలలోకి ఓటర్లు వచ్చి వెళ్ళే మార్గాలలో వాహనాలు పార్కింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. ఏదైన సమస్య తలెత్తినప్పుడు సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వడంతో పాటు అదనపు పోలీసు బలగాలను రప్పించుకోవాలన్నారు.మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో డీఎస్పీ 02, సీఐ06, ఎస్ ఐ లు 33, తో పాటు సుమారు 400 సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియచేశారు.

# నేరాలు-దారుణాలు

## హత్య కేసులో 8 మంది నిందితుల అరెస్ట్
### రిమాండ్ తరలింపు



**నూతనకల్... డిసెంబర్ 10 ప్రభాతవార్త...** మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో 9వ తారీకు రాత్రి జరిగిన ఇరువర్గాల ఘర్షణలో మృతికి కారకులైన ఎనిమిది మందిని నిందితులను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు ఏ ఎస్ పి రవీందర్ రెడ్డి తెలిపారు వారు తెలిపిన వివరాల ప్రకారం లింగంపల్లి గ్రామానికి చెందిన ఉప్పుల మల్లయ్య కోడలు శైలజ నాలుగవ వార్డు నెంబర్ గా పోటీలో ఉండి ప్రచారం నిర్వహించారు ఆమెకు పోటీగా అదే వార్డు నుండి ఆకుల రజిత వర్గానికి చెందిన వారు కూడా వార్డ్ నెంబర్ గా పోటీ చేశారు ఇరువర్గాలు ప్రచార నిమిత్తం ఎదురుపడి జువ్వాడ వెంకటేశ్వరరావు ఇంటి సమీపంలో కాంగ్రెస్ కార్యకర్తలు కర్రలు రాళ్లతో మల్లయ్య పై దాడి చేయడంతో తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం హైదరాబాదులోని వనస్థలిపురంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించినట్లు వారు తెలిపారు కేసును సమర్థవంతంగా చేదించిన సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్ తుంగతుర్తి సీఐ నరసింహారావు నూతనకల్ ఎస్సై నాగరాజు పోలీస్ స్టేషన్ సిబ్బందిని అడిషనల్ ఎస్పీ అభినందించారు

# స్థానిక సమరానికి సర్వం సిద్ధం

**నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 10**



మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా నార్కట్పల్లి మండలంలో నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు పని ఏర్పాటు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ తెలిపారు. గురువారం జరగనున్న ఎన్నికలకు సంబంధించిన సిబ్బంది తమతమ కేటాయించిన గ్రామాలకు వారికి సంబంధించిన బ్యాలెట్ బాక్సులు తదితర సామాగ్రి పోలింగ్ సామాగ్రితో బయలుదేరారు. మండలంలో మొత్తం 29 గ్రామ పంచాయతీలలో 2 ఏకగ్రీవం కాగా మిగతా 27 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఆయా గ్రామ పంచాయతీలకు విద్యా వైద్య శాఖ పోలీస్ శాఖ రెవెన్యూ శాఖ మరియు మండల ప్రజా పరిషత్ వివిధ శాఖల నుండి సిబ్బంది వారివారికి కేటాయించబడిన గ్రామాలకు వెళ్లడానికి రవాణా సౌకర్యం కూడా ఏర్పాటు చేశారు, అన్ని శాఖల వారు సమన్వయంతో పనిచేసే ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని మండల తహసిల్దార్ వెంకటేశ్వరరావు ఎంపీడీవో ఉమేష్ ఎస్ ఐ డి క్రాంతి కుమార్ ప్రకటనలో తెలిపారు. గ్రామ ప్రజలు, అభ్యర్థులు పార్టీలు అధికారులు ప్రతి ఒక్కరు కూడా ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని వారు కోరారు కార్యక్రమంలో ఎంపీఓ సుధాకర్,ఆర్ ఐ తరుణ్, ఏఎస్ఐ ఆంజనేయులు,హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, గ్రామపంచాయతీ కార్యదర్శి సుభాన్ వెంకన్న, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం...



**కోదాడ, డిసెంబర్ 10, ప్రభాతవార్త:**

స్థానిక కెఆర్. ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థుల చైతన్య సదస్సులో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్,తెలుగు లెక్చరర్ వేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మానవ హక్కుల గురించి తెలుసుకొని, వాటిని పరిరక్షించడం అందరి బాధ్యత అని, హక్కులకు భంగం కలిగినప్పుడు ప్రతి ఒక్కరూ స్పందించాలని, మానవ హక్కులు జాతి, కుల, మత, వర్ణ, వర్గ, లింగ భేదాలకు అతీతంగా రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి కల్పించబడ్డాయన్నారు. మానవ హక్కుల వలన ప్రతి పౌరుడు స్వేచ్ఛగా జీవించడానికి అవకాశం ఉందన్నారు. వివక్ష లేనటువంటి ఈ హక్కులు హింస, క్రూరత్వం లేకుండా జీవించడం, భావ ప్రకటనను కలిగి ఉండడం, మన హక్కులను మనం అనుభవిస్తూ, ఇతర హక్కులకు భంగం కలిగించకుండా ప్రతి ఒక్కరు జీవించాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులు మానవ హక్కులను స్వేచ్ఛగా అనుభవిస్తూ, ఎలాంటి ఒత్తిడిలకు గురికాకుండా సమాజంలోని వారికి తెలియజెప్పాలన్నారు. అనంతరం విద్యార్థులకు మానవ హక్కులు సమాజ స్వేచ్ఛ అనే అంశంపై వ్యాసరచన పోటీ, మానవ హక్కులు అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి. యాదగిరి, జి. రవి కిరణ్, ఎస్. గోపికృష్ణ, ఈ. నరసింహారెడ్డి, ఎస్. కె .ముస్తఫా, తిరుపతయ్య, ఎస్. కె ఆరిఫ్, డి. ఎస్.రావు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ.



**కోదాడ, డిసెంబర్ 10, ప్రభాతవార్త :**

సామాజిక సేవా కార్యక్రమాల్లో విశ్రాంత ఉద్యోగులు ఎల్లవేళలా ముందుంటారని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో చలికి వణుకుతున్న నిరుపేదలకు, బిక్షాటన చేసే వారికి కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనెపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఉద్యోగ విరమణ తర్వాత కూడా సమాజానికి ఏదో ఒక రూపంలో ఉపయోగపడాలనే సంకల్పంతోనే ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. తీవ్రమైన చలికి వణుకుతున్న నిరుపేదలు, అనాథలను గుర్తించి, వారికి తక్షణ సహాయం అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. విశ్రాంత ఉద్యోగులు ఎల్లవేళలా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లు రాంబాబు, తిరుపతమ్మ, హాజీ నాయక్,శివాజీ, వీరబాబు, రఘువర ప్రసాద్, వీరారెడ్డి, అహ్మద్, భ్రమరాంబ, విద్యాసాగర్, శోభారాణి,బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల డిస్ట్రిబ్యూషన్‌కేంద్రం సందర్శించిన అదనపు కలెక్టర్

**లింగాలఘణపురం, డిసెంబరు 10 ప్రభాతవార్త :**

లింగాలఘణపూర్ మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్‌ను బుధవారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగాఎన్నికల నిర్వహణలో కీలక భాగమైన ఈ కేంద్రంలో పోలింగ్ పార్టీల బయలుదేరే కౌంటర్లు, సామగ్రి పంపిణీ ఏర్పాట్లు, రిసెప్షన్ డెస్కులు, నియంత్రణ గదులు, భద్రతా చర్యలు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలను అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సమగ్రంగా సమీక్షించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బంది కలగకుండా, అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా సమయపాలనతో పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, తహసీల్దార్, ఎంపీవో తదితరులు పాల్గొన్నారు.



## మండలం లో హోరాహోరీ ఎన్నికల ప్రచారం

**మునగాల, డిసెంబర్ 10, ప్రభాతవార్త :**

మునగాల మండల పరిధి లో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సమయం దగ్గర పడడం తో ఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగుతుంది. మండల వ్యాప్తంగా 22 గ్రామపంచాయతీల కు 21 గ్రామపంచాయతీల అభ్యర్థులు బరిలో ఉండగా ఒక గ్రామ పంచాయతీ ఈదుల వాగు తండా ఏకగ్రీవ కావటం జరిగింది. 21 గ్రామాల కు 57 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. మునగాల మండల కేంద్రంలో ఏడుగురు అభ్యర్థులు బరిలో ఉన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థుల మధ్య పోటీ భారీగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇది ఇలా ఉంటే మరొకరు సామాజిక కార్యకర్త, సిపిఎం పార్టీ, లతో పాటు ముగ్గురు ఇండిపెండెంట్ అభ్యర్థులుగా పోటీ చేశారు. నిన్నటి వరకు పార్టీల మద్దతు కోసం చూసిన నాయకులకు నేడు ప్రజల ఆశీర్వాదం కోసం గెలుపు ఎవరిది ఉంటుంది అని అయోమయానికి గురవుతున్నారు. ఏదేమైనాప్పటికీ మునగాల మండల రాజకీయంతో పాటు మునగాల అభ్యర్థుల గెలుపు గ్రామస్తులు రోజురోజుకు కొత్త మలుపులు తిరుగుతూ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. పాత రాజకీయ అనుభవం కలిగిన వారికి ప్రజల మద్దతు లభిస్తుందా, కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన వారికి మద్దతు లభిస్తుందా అని వేయికళ్లతో ఎదురు చూస్తున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం...



**కోదాడ డిసెంబర్ 10, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని ఎర్రవరం గ్రామానికి చెందిన నాగుల్ మీరా అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. అతని కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ విద్యా సమితి అధ్యక్షుడు తారక్ గౌడ్ తన మిత్ర బృందంతో కలిసి 50వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. నిరుపేద కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెండెం వెంకట్రాం, షేక్ లతీఫ్, బూరా శ్రీను, ఉద్దండు, శ్రీనివాసు, వరదయ్య, వెంకటేశ్వర్లు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

**మునగాల ,డిసెంబర్ 10, ప్రభాతవార్త**



:గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రొసిడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నిర్వహించే ఎన్నిక విధి నిర్వహణలో విధులు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఎన్నిక నియమావళి పై సూచనలు జారీ చేశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా , ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించు కోవాలన్నారు. పోలింగ్ బూతుల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఐదు అంచెల బందోబస్తు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో పప్పుల వీరబాబు, కె వెంకటేశ్వర్లు ,పిఓలు తదితరులు పాల్గొన్నారు.




## వలస ఓటర్లపై ఫోకస్

**నడిగూడెం, డిసెంబర్ 10, ప్రభాతవా**

గ్రామపంచాయతీ ఎన్నికల రెండో విడత పోలింగ్ మండలంలో ఈనెల 14న జరగనుంది. వలస ఓటర్లను రప్పించే పనిలో వివిధ పార్టీల అభ్యర్థులు దృష్టి సారించారు. గ్రామాల్లో ఓట్లు ఉన్నప్పటికీ పనుల నిమిత్తం చుట్టుపక్కల ప్రాంతాలకు వలస వెళ్లారు. వారందరిని రప్పిస్తేనే ఓట్లు పడే అవకాశం ఉంటుంది. దీంతో ఓటర్లను రప్పించే చర్యలు చేపట్టారు. మండలంలో 16 గ్రామపంచాయతీలు 148 వార్డులకు ఎన్నిక లు జరగనున్నాయి. ఆయా గ్రామాలలో పలు పార్టీల నుండి అభ్యర్థులు పోటీ చేస్తూ గ్రామాల్లో ఉండని ఓటర్ల వివరాలను సేకరించి పోలింగ్ నాటికి రప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఎంతోమంది విజయవాడ, హైదరాబాద్, సూర్యాపేట, నల్లగొండ తదితర పట్టణాలకు పనుల నిమిత్తం వెళ్లారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రతి ఓటు కూడా ఎంతో విలువైనది. ఒక్క ఓటు తో కూడా అభ్యర్థుల గెలుపు ఓటమి ఆధారపడి ఉంది. అభ్యర్థులు ప్రతిరోజు ప్రచారం నిమిత్తం గృహాలకు వెళ్లగా తాళాలు దర్శన మిస్తున్నాయి. వివరాలను సేకరించి వలస వెళ్లిన వారిని రప్పిస్తున్నారు. ఫోన్ నెంబర్లు తీసుకొని ఫోన్లు చేస్తున్నారు. వాట్సాప్‌లో సమాచారం పెడుతున్నారు. ఓటు వేయటానికి రండి అవసరమైతే చార్జీలు కూడా ఇస్తాము టున్నారు. వలస ఓటర్లను తప్పించేందుకు అభ్యర్థులు కొంతమం దికి బాధ్య తలు అప్పగించారు. అభ్యర్థులగెలుపు ఓటమి వలస ఓటర్ల పై ఆధారపడి ఉంది.

## సముదాయాలకు కంప్యూటర్లు

**నడిగూడెం, డిసెంబర్ 10, ప్రభాతవార్త :**

జిల్లాలోని పాఠశాలల సముదాయాలకు కంప్యూటర్లను సరఫరా చేశారు. విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రతి పాఠశాల సముదాయానికి ఒక కంప్యూటర్, ప్రింటర్ సరఫరా చేశారు. పాఠశాలల్లో కంప్యూటర్ లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పాఠశాలల సముదాయాలకు సంబంధించి సమాచారాన్ని నమోదు చేయాలంటే సమస్యలు ఏర్పడ్డాయి. యు డైస్, అపార్, డ్రాప్ అవుట్ పిల్లల వివరాలు ఉపాధ్యాయుల వేతన బిల్లులు మార్కుల నమోదు తదితర ఆన్లైన్ వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసే అవకాశం కలిగింది. కొంతకాలంగా కంప్యూటర్ల కోసం ఎదురుచూస్తున్న వారి ఇబ్బందులు గట్టెక్కాయి. జిల్లాలో 64 పాఠశాలల సముదాయాలకు విద్యాశాఖ కంప్యూటర్లను సరఫరా చేసింది.

## ఎన్నికల సెలవులు

**నడిగూడెం, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఈనెల 10, 11 తేదీలలో మొదటి విడత ఎన్నికలు జరిగే గ్రామ పంచాయతీల పరిధిలో ఎన్నికల సెలవులు ప్రకటిస్తూ కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా రెండో విడత ఎన్నికలు జరిగే గ్రామ పంచాయతీల పరిధిలో ఈనెల 13, 14 తేదీలలో సెలవు ప్రకటించారు. అదేవిధంగా మూడో విడత ఎన్నికలు జరిగే గ్రామ పంచాయతీల పరిధిలో ఈనెల 16, 17 తేదీలలో సెలవులు ప్రకటించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు పబ్లిక్ అండర్ టేకింగ్ సంస్థలలో పనిచేసే ఉద్యోగులు వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు సెలవులు ప్రకటించారు. ట్రెజరీలు సబ్ ట్రెజరీలకు మాత్రం సెలవులు వర్తించవు.

## తీరనున్న బాలికల ఇబ్బందులు

**నడిగూడెం, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

:కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో రాత్రి సమయాల్లో నిద్రించేందుకు మంచాలు లేకపోవడంతో విద్యార్థులు కొంతకాలంగా ఇబ్బందులు పడుతున్నారు. నేలపై చాపలు దుప్పట్లు వేసుకుని కాలం గడుపుతున్నారు. గతంలో తల్లిదండ్రులు విద్యార్థి సంఘాల నాయకులు కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఉన్నత అధికారులు కూడా ప్రభుత్వానికి విన్నవించారు. ఎట్టకేలకు బంకర్ బెడ్లు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వము ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర సమగ్ర శిక్ష సంచాలకులు ఉత్తర్వులను జిల్లా విద్యాశాఖ అధికారులకు పంపించారు. సూర్యాపేట జిల్లాలో 18 కేజీబీవీలు ఉన్నాయి. 3409 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. 1700 బంకర్ బెడ్లు అవసరమని అధికారులు విన్నవించారు. ఇద్దరు విద్యార్థులకు ఒక బెడ్ చొప్పున అందజేయనున్నారు. కొన్నిచోట్ల ఆరవ తరగతి నుంచి పదవ తరగతి ఉండగా మరికొన్ని కేజీబీవీలో ఇంటర్మీడియట్ కూడా ఉన్నది. బంకర్ బెడ్లు సరఫరా చేసేందుకు ప్రభుత్వము ఆదేశాలు జారీ చేయడంతో కొద్దిరోజుల్లో బాలికల ఇబ్బందులు తొలగనున్నాయి. సాధ్యమైనంత తొందరలో బెడ్లు సరఫరా చేయాలని కోరుతున్నారు.

# సింగరేణిలో ప్రతీ ఉద్యోగి రక్షణలో భాగస్వామ్యం కావాలి

## సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య

మైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణిలో ప్రతి ఉద్యోగి రక్షణలో భాగస్వాములు కావాలని ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య, జిఎం ఎన్విరాన్మెంట్ కార్పొరేట్, సేఫ్టీ కమిటీ కన్వీనర్ బి.సైదులు అన్నారు. బుధవార సింగరేణి 56వ రక్షణ పక్షోత్సవాలలో భాగంగా తనిఖీ బృందం సభ్యులు సేఫ్టీ కమిటీ కన్వీనర్ బి.సైదులు, జిఎం బి.వెంకటయ్య, గుర్తింపు సంఘం ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ జిగురు రవీందర్‌తో కలిసి వకీల్‌పల్లి గనిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్షణ గని పని స్థలాల్లోనే గాక ఇంటిలోనూ, బయటికి వెళ్ళినప్పుడు రోడ్డు మీదను ప్రతి పనిలోనూ జాగ్రత్త వదలాలన్నారు. బైక్ మీద వెళ్లే హెల్మెట్, కారులో వెళ్లే సేఫ్టీ బెల్టు ధరించాలన్నారు, నేటి యువ కార్మికులు జనరల్ అసిస్టెంట్లుగానే ఉండకుండా సంస్థ కల్పించిన ప్రమోషన్లను తీసుకొని వృత్తి నైపుణ్యాన్ని పెంచుకొని సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం తమ రెండేళ్ల సర్వీస్‌ని వదులుకొని వారసత్వ ఉద్యోగాలు పెట్టిస్తున్నారని, ఆబ్సెంటీజం లేకుండా విధులకు హాజరవుతూ కుటుంబ సంక్షేమానికి సంస్థ ఎదుగుదలకు దోహదపడాలని హితవు పలికారు. విధులకు హాజరు కావడానికి ఇంటి నుండి పావుగంట ముందే బయలుదేరినట్లయితే రోడ్డు ప్రమాదాలు తగ్గించవచ్చన్నారు. ప్రతి పనిపై అధికారుల సూచనల మేరకు, తొందరపడకుండా అప్పగించిన పనిని నేర్పుతో ఓర్పుతో చేయాలన్నారు. అంతేగాని ఆదరాబాదులుగా చేసుకొని ఇంటికి ముందే వెళ్లిపోవాలని పని మీద ధ్యాస లేకుండా చేయకూడదు అన్నారు. అత్యధిక ప్రమాదాలు మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయి అన్నారు. ఈ సందర్భంగా రక్షణ ప్రతిజ్ఞ చేసిన అనంతరం గని ఉద్యోగి రాకేశ్ బృందం రక్షణ మీద చేసిన బెస్ట్ అండ్ డ్రెస్ రూఫ్ అండ్ సైడ్స్, ఎలక్ట్రికల్ లోటోస్ సిస్టం నాకౌట్ లాగౌట్, అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి సిపిఆర్ చేసే విధానాన్ని అవగాహన కలిగించి ప్రమాదాల నివారణకు చేసిన స్కిట్స్ కమిటీని ఆహుతులను అలరించాయి. తదుపరి సేఫ్టీ క్విజ్‌లో గెలుపొందిన వారికి, సేఫ్టీతో పనులు చేసిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.శ్రీనివాస్, దేశాయ్, సముద్రాల శ్రీనివాస్, ఆదినారాయణ, మధుసూదన్, రాముడు, సంతోష్ కుమార్, అరవింద్ రావు, నెహ్రు, రవికిరణ్, నరేష్ తదితరులున్నారు.



# సహాయం చేయడమే క్రీస్తు ప్రేమను ఆచరణలో పెట్టడం

## పేద వితంతువులకు బట్టలు పంపిణీ

పెద్దపల్లి, ప్రభాతవార్త:

నిరుపేదలకు, నిస్సహాయులకు సాయం చేయడమే క్రీస్తు ప్రేమను ఆచరణలో పెట్టడమని పాస్టర్ బొంకూరి షేడ్రక్ అన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా పెద్దపల్లిలోని కల్వరి ప్రత్యక్షత ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో మానవతా దృక్పథంతో కూడిన కార్యక్రమం బుధవారం వైభవంగా జరిగింది. క్రీస్తు జనన్నాన్ని పురస్కరించుకుని జరిగిన ఈ ఉత్సవంలో నిరుపేద వితంతువులకు కొత్త బట్టలు పంపిణీ చేశారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం పాస్టర్ బొంకూరి షేడ్రక్ క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ శ్యాన్ సిస్టర్ రహేల ఈ సేవలో పాల్గొనడం తమకు దేవుడిచ్చిన గొప్ప బహుమతి అని తెలిపారు. సంఘ సభ్యులు ఈ పంపిణీ కార్యక్రమాన్ని సమన్వయం చేసి, పేద వితంతువులకు బట్టలు అందజేయడంలో కీలక పాత్ర పోషించారని, మతపరమైన ఉత్సవాన్ని సేవా కార్యక్రమంతో కలిపి నిర్వహించినందుకు స్థానికులు మందిరాన్ని, పాస్టర్ షేడ్రక్, సిస్టర్ రహేలను అభినందించారు.



# మొదటి విడత పంచాయితీ పోలింగ్‌కు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్

## రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



మొదటి విడత పంచాయితీ పోలింగ్‌కు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు కల్పించినట్లు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోలీసుల పటిష్టమైన భద్రతతో స్వేచ్ఛ, నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ మొదటి విడత కాల్వ శ్రీరాంపూర్, కమాన్ పూర్, రామగిరి, మంథని, ముత్తారం 05 మండలాలలో 95 గ్రామపంచాయతీలు 685 పోలింగ్ కేంద్రాలలో, 135 పోలింగ్ లొకేషన్స్, మంచిర్యాల జోన్ పరిధిలో.. దండేపల్లి, జన్నారం, లక్షెట్టిపేట 04 మండలాలలో 81 గ్రామపంచాయతీలు, 514 పోలింగ్ కేంద్రాలలో,143 పోలింగ్ లొకేషన్స్ మొత్తం రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధి లో 1712 మొత్తం పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు 1174, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు 538 ఉన్నాయని తెలిపారు. ఎన్నికల ముందు రోజు, ఎన్నికల రోజు, ఫలితాలు వెల్లడించిన తరువాత ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అల్లర్లు, గొడవలు జరగకుండా ముందస్తు బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పెద్దపల్లి జోన్ పరిధిలో 04 (గోదావరి బ్రిడ్జ్, ఎక్లాస్ పూర్, దుబ్బపల్లి, గుంపుల) మంచిర్యాల జోన్ పరిధిలో 05 (పారేపల్లి రోడ్, తాండూర్ ఐబి, ఇందానపల్లి ఫారెస్ట్!! చెక్ పోస్ట్, గూడెం, ఇందారం)ల వద్ద ఏర్పాటు చేసినా చెక్ పోస్ట్!!లలో నిరంతరం నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలు చేయబడిన రోజు నుండి రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నగదు 03 కేసులలో 6,84,910 లక్షలు సీజ్ చేసినట్లు తెలిపారు. లిక్కర్ సంబంధించి 200 కేసులలో 1323 లీటర్లు సీజ్ చేసినట్లు, దీని విలువ 8,57,553 రూపాయలుంటుందని తెలిపారు.

# ఎన్నికల విధులు ఆన్ డ్యూటీగా పరిగణించాలి :సీఐటియు

గోదావరిఖని ప్రభాతవార్త:

పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా సింగరేణి సెక్యూరిటీ మరియు మినిస్టీరియల్ (క్లరికల్) సిబ్బందిని విధులకు పంపిన నేపథ్యంలో, వారికి స్పెషల్ లీవ్ మంజూరు చేయడం సరికాదని, దానివల్ల ఉద్యోగులకు ఆర్థిక నష్టం కలగకుండా ఆన్‌డ్యూటీగా పరిగణించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్-సీఐటియు డిమాండ్ చేసింది. సీఐటియు నాయకులు ఆరేపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్ వివరాలు వెల్లడిస్తూ.. సింగరేణి వెలుపల జరిగే పరీక్షలు, క్రీడా కార్యక్రమాలు తదితరాల కోసం వెళ్లే ఉద్యోగులకు యాజమాన్యం ఓడీ (ఆన్‌డ్యూటీ) మంజూరు చేస్తుందని, అయితే ప్రస్తుతం ఎన్నికల విధులకు వెళ్లిన సెక్యూరిటీ మరియు క్లరికల్ సిబ్బందికి స్పెషల్ లీవ్ విధించడం అన్యాయమని అన్నారు. ఈ స్పెషల్ లీవ్ వల్ల ఏడాది లీవ్ మస్టర్లపై ప్రభావం పడటమే కాకుండా, సంస్థ లాభాలపై ఇచ్చే స్పెషల్ ఇన్సెంటివ్‌లకు నష్టం, ఆదివారం డ్యూటీలలో వచ్చే ప్లైడే తగ్గింపు వంటి సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. గతంలో ఇదే అంశంపై ఉద్యోగుల అసంతృప్తి వెల్లడించినా, యాజమాన్యం పట్టించుకోకుండా ఏకపక్షంగా ఉత్తర్వులు జారీ చేయడం విచారకర మన్నారు. ఉద్యోగుల ఇబ్బందులపై గుర్తింపు సంఘం స్పందించకపోవడం కూడా అభ్యంతరకరమని పేర్కొంటూ.. ఈ అంశంపై వారి వైఖరిని వెంటనే స్పష్టంచేయాలని కోరారు.





# రైతు క్షేత్ర ప్రదర్శన

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని గంగారం గ్రామంలో అజిత్ కంపెనీ ఆధ్వర్యంలో బుధవారం రైతు క్షేత్ర ప్రదర్శన జరిపారు ఉషన్న పల్లి గ్రామానికి చెందిన కోరే రమేష్ రైతు తన వ్యవసాయ భూమి లో అజిత్ సీడ్స్ వారి బెండ అజిత్ ప్రైమ్ అనే రకాన్ని సాగు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంపెనీ ప్రతినిధి నదిరం సతీష్ హాజరై మాట్లాడుతూ కూరగాయలు సాగు చేసే రైతులు ఈ రకం విత్తనాలను వాడి అధిక దిగుబడి పొంది రైతులు లాభాల బాటలో నడుస్తారని అన్నారు ఈ రకం సాగు విధానం రైతులకు అవగాహన కల్పించారు అజిత్ కంపెనీలో అన్ని రకాల కూరగాయ విత్తనాలు లభిస్తాయన్నారు ఈ సందర్భంగా రైతు ను శాలువాతో సత్కరించారు ఈ క్షేత్ర ప్రదర్శన కు మండలంలోని ఆయా గ్రామాల రైతుల తోపాటు కరీంనగర్ ఇంచార్జీ కూర సుమన్ పాల్గొన్నారు.

# మనోచైతన్య వృత్తి శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన ఆర్జీ1 జియం

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం ఏరియా1 జియం శ్రీ లలిత్ కుమార్ బుధవారం మనోచైతన్య వృత్తి శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. కేంద్ర నిర్వాహకుడు కృష్ణ కుమార్ ఏర్పాటు చేసిన పరిశ్రమలు, విద్యార్థులు తయారు చేస్తున్న వస్తువులను పరిశీలించారు. జియం మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలకు సమాన అవకాశాలు కల్పిస్తే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఇలాంటి వాతావరణం వారి మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది" అని అన్నారు. కేంద్రంలో తయారవుతున్న స్వీట్ బాక్స్‌లు, పుస్తకాలు, టీ కప్పులు, అగరువత్తులు, ఎన్వలప్ కవర్స్, ఫైల్స్, చాక్ పీస్‌లు వంటి ఉత్పత్తులను పరిశీలించి విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ముందుముందు సింగరేణి పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యస్ ఓ టు జియం చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పర్సనల్ మేనేజర్ హన్మంత రావు, బోధనా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌గా పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ నియామకం

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం నియోజకవర్గానికి చెందిన తేజస్వి ప్రకాష్‌ను యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి బుధవారం నియమించారు. కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం ఆయన కృషి చేస్తారని ఆశాజనకంగా పేర్కొన్నారు. తేజస్వి ప్రకాష్ నియామకానికి రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్, పిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి సయ్యద్ ఖలీద్ అహ్మద్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివచరణ్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ నియామకాన్ని ఆనందంగా స్వాగతించారు.

# గోపాల్‌నగర్ గ్రామాన్ని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతా

**- ప్రచారంలో దూసుకెళ్లుతున్న పుర్మ భార్గవి దయాకర్‌రెడ్డి**

**బచ్చన్నపేట, డిసెంబరు 10 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలంలోని గోపాల్‌నగర్ గ్రామ అభివృద్ధి కోసం కత్తెర గుర్తుపై ఓటువేసి ఆశీర్వదించాలని, గ్రామాభివృద్దే లక్ష్యంగా పని చేస్తామని సర్పంచ్ అభ్యర్థి పుర్మ భార్గవి దయాకర్ రెడ్డి కార్యకర్తలతో కలిసి ఇంటింటా



ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్‌పార్టీ బలపరిచిన పుర్మ భార్గవి దయాకర్ రెడ్డి ని సర్పంచ్ గా గెలిపించి ప్రజాసేవ చేసే భాగ్యం కల్పించాలని, గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని, గ్రామంలో అన్ని వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికోసం ప్రజా ప్రభుత్వంచే గ్రామంలోని డబుల్ బెడ్రూం ఇల్లు, సీసీరోడ్డులు, మురికినీరు నిలువలు లేకుండా డ్రైనేజీ నిర్మాణం, హైమాక్స్ లైట్లు ఏర్పాటు, కులసంఘాలకు కమ్యూనిటీ భవనాల నిర్మాణంలు, రైతుల పంటలకు, ప్రజలకు ఇబ్బంది పెట్టే కోతులను పట్టించడం కోసం గ్రామస్తుల సహకారంతో కృషి చేస్తామన్నారు. ప్రజలు ఆశీర్వదించి గెలిపించితే ప్రజల మధ్యనే ఐదేళ్లపాటు రుణపడి ఉంటానని, అధికార పార్టీ తోనే గ్రామాభివృద్ధి సాధ్యమని వెల్లడించారు.

# పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



**కమలాపూర్, ప్రభాత వార్త:**

నేడు మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పరిశీలించారు. కమలాపూర్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఏర్పాటు చేయగా పోలింగ్ సామాగ్రి ప్రక్రియను అడిగి పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గురువారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రారంభం కానుందని, అందుకు సిబ్బంది ఎన్నికల సంఘం నియమ, నిబంధనలను పాటించాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఓటర్లు తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పోలీసు యంత్రాంగం అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో బాబు, ప్రత్యేక అధికారులు, జోనల్ రూట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు అందరి రక్షకుడు

**కారేపల్లి డిసెంబర్ 10 ప్రభాతవార్త**

ఏసుక్రీస్తు కొందరికే కాదు అందరికీ రక్షకుడని పాస్టర్ రమేష్ బాబు అన్నారు.సింగరేణి మండల పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో కారేపల్లి విద్యాన్ హైస్కూల్లో సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ రెవరెండ్ చంద్రకాంత్ మాట్లాడుతూ ఏసు క్రీస్తు కొందరికే కాదు అందరికీ రక్షకుడన్నారు. సర్వసృష్టికి సువార్తను అందించడమే మన బాధ్యత అని, ఏసు ప్రేమ స్వరూపి అని మనకోసమేమరణించావడన్నారు. మన కోసం మతాలను సష్టించేందుకు రాలేదన్నారు. ఆయనపైవిశ్వాసం వుంచితే నిత్య జీవం ఇస్తాడని చెప్పారు.

# బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి

**బచ్చన్నపేట, డిసెంబరు 10 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలంలోని గ్రామపంచాయతీల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని, పలు గ్రామాలలోనూ విస్తృత



ప్రచారం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులను వార్డు మెంబర్ అభ్యర్థులను గెలిపించుకునేందుకు గ్రామ ప్రజలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు రమణారెడ్డి, చంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బాల్ రెడ్డి, పూర్ణచందర్, సతీష్ రెడ్డి, జితేందర్ రెడ్డి, మల్లారెడ్డి, రాధారెడ్డి, శ్రీధర్, శ్రీనివాస్, కృష్ణంరాజు, అనిల్ రెడ్డి, అజీమ్, పలు గ్రామాల్లో సర్పంచ్‌ల అభ్యర్థులు, వార్డు మెంబర్ సభ్యులు, పార్టీ నాయకులు కార్యకర్తలు వృద్ధులు మహిళలు యువకులు పలువురు పాల్గొన్నారు.

# స్లాట్ బుకింగ్‌చేసుకున్న దివ్యాంగులు సదరం క్యాంప్‌కు హాజరుకావాలి

**జనగామ టౌన్, డిసెంబరు 10 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాలోని వివిధ రకాల వికలాంగులు కొత్త వారు, రెన్యూవల్ వారు మీ సేవలో యూడిఐడి వెబ్సైట్‌లో స్లాట్ బుకింగ్ చేసుకున్న వారు రశీదులో ఉన్న ఫోన్ నెంబర్ కు మెసేజ్ వచ్చిన తేదీలలో జనగామ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన సదరం శిబిరానికి హాజరుకావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణి వసంత కోరారు.ఈనెల 12వ తేదీ నుండి కొనసాగే ఈ శిబిరం12,15,16,18,19,22వ తేదీలలో ఆర్థో, దృష్టి, వినికిడి లోపం, మానసిక, తలసేమియా, క్రానిక్ న్యూరాలజీ, సంబంధిత వికలాంగులకు డాక్టర్‌లచే క్యాంపులు నిర్వహించబడు తుందన్నారు.కొత్తవి 166ఉండగా, రెన్యూవల్70 ఉన్నాయని మొత్తంగా 236మందికి అవకాశం ఉన్నదన్నారు. యుడిఐడి సదరం స్లాట్ బుకింగ్‌కు మీ సేవలో రూ.35లు మాత్రమే చెల్లించాలని, సదరం సర్టిఫికెట్‌లో 40శాతం కన్నా తక్కువగా ఉండి రిజెక్ట్ అయిన వికలాంగులు మీ సేవలో యుడిఐడి వెబ్సైట్లో కొత్తగా నమోదు చేసుకునే అవకాశం ఉన్నదన్నారు. ఫోన్‌కు మెసేజ్ వచ్చినవారు డాక్టర్ రిపోర్టులతో ఆధార్‌కార్డు ఫోటో మీసేవ రశీదుతో జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన శిబిరానికి హాజరు కాగలరని తెలియజేశారు.ఇతర వివరాలకు సెల్‌నెంబర్ 8008202287ను సంప్రదించాలన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి

**-డీసీపీ రాజమహేంద్రనాయక్**

**రఘునాథపల్లి, డిసెంబరు 10 ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీలో తొలివిడత పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ కోరారు. బుధవారం సాయంత్రం రఘునాథపల్లి మండలకేంద్రంలో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో నమ్మకం పెంపొందించడంతోపాటు శాంతి భద్రతలను కాపాడడానికి, చట్టవ్యతిరేక చర్యలను అరికట్టడానికి ఫ్లాగ్ మార్చ్ ఎంతో ముఖ్యమన్నారు. కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ భీమ్‌శర్మ, రూరల్ పోలీస్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై నరేష్‌యాదవ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మునుగోడు వార్త

# అధికారులు సమన్వయంతో పని చేయాలి: ఆర్డీవో శ్రీదేవి



**చండూరు,10డిసెంబర్,ప్రభాతవార్త:**

నల్లగొండ డివిజన్ స్థాయిలో జరగనున్న గ్రామపంచాయతీ తొలి విడత ఎన్నికల్లో భాగంగా చండూరు మండలంలోని 19 గ్రామాల్లో ఎన్నికలు నిర్వహించే పోలింగ్ కేంద్రాలను చండూర్ రెవిన్యూ డివిజన్ ఆఫీసర్ శ్రీదేవి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో పోలింగ్ కేంద్రాలల్లోని అధికారుల వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నేడు(గురువారం) జరగబోయే ఎన్నికలకు ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా,ఎన్నికల నియమా వాళ్ళకి అనుగుణంగా,పోలింగ్ అధికారులు,సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చూడాలన్నారు.ఆర్డీవో వెంట మండల అధికారులు.పోలింగ్ అధికారులు, ప్రభుత్వ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# యరుగండ్లపల్లి లో నరసింహారెడ్డికే ప్రజాధరణ



**మర్రిగూడ,10డిసెంబర్,ప్రభాతవార్త:**

యరుగండ్లపల్లి గ్రామంలో పంచాయతీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పులిమామిడి నరసింహారెడ్డికి ప్రజాదరణ భారీగా పెరుగుతోంది. గ్రామస్తులు అభ్యర్థిని స్వాగతిస్తూ,అభివృద్ధి పనులు చేస్తున్న తీరు,ప్రజలతో మమేకంగా మెలగడం,ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండడం వంటి కారణాలతో నరసింహారెడ్డి వైపు ప్రజలు మొగ్గుచూపుతున్నట్లు కనిపిస్తోంది.గ్రామస్తులు మాట్లాడుతూ ఈసారి గ్రామ అభివృద్ధికోసం కట్టుబడి పనిచేయగల సర్పంచ్ అభ్యర్థిగా నరసింహారెడ్డినే భావిస్తున్నామని తెలిపారు.దీంతో యరుగండ్లపల్లిలో ఎన్నికల వాతావరణం కాంగ్రెస్ అభ్యర్థి వైపు మరింతగా మారుతున్నది.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన పెద్ది

**దుగ్గొండి, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన నరహరి సరోజన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతురాలు కుమారులు భాస్కర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఇదే గ్రామానికి చెందిన అల్లెపు మహేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడు కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ పరామర్శలో సుకిన రాజేశ్వరరావు, సుజాత సాంబశివుడు, దొనపాటి జనార్దన్ రెడ్డి, మోడెమ్ విద్యాసాగర్, ఎలకంటి కుమారస్వామి, రాజమోళి, తోటకూరి శ్రీనివాస్, ఉన్నారు.

# విధులను సక్రమంగా నిర్వహించాలి

## ప్రతి దశలోనూ జాగ్రత్తలు పాటించండి





**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 10** గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ప్రతి దశలోనూ జాగ్రత్తలు పాటిస్తూ ఎలాంటి లోపాలు లేకుండా ఎన్నికలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి అన్నారు. బుధవారం ఆమె గ్రామపంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు, ఐఏఎస్ అధికారి కొర్ర లక్ష్మి తో కలిసి నార్కట్పల్లి మండల కేంద్రంలోని శబరి ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన గ్రామపంచాయతీ ఎన్నికల డిస్ట్రిబ్యూట్ ,రిసెప్షన్ కేంద్రాన్నిపరిశీలించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు, స్టేషనరీ కిట్లు, పోలింగ్ సిబ్బంది నమోదు ,సామాగ్రి పంపిణీ ,భద్రత చర్యలు, ట్రాన్స్పోర్ట్ ,కమ్యూనికేషన్ సదు పాయాలు తదితర అంశాలను జిల్లా ఎన్నికల పరిశీలకురాలు పరి శీలించారు . బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, స్టేషనర్ కిట్లు జాగ్రత్తగా చెక్ చేసుకుని ఒకటికి రెండుసార్లు చూసుకొని, గందరగోళం లేకుండా ఎలాంటి సమస్యలు రాకుండా చెక్ చేసుకోవాలని పోలింగ్ సిబ్బందికి సూచించారు. హెల్ప్ డేస్కులు మరింత అందుబాటులో ఉండాలని, వాహనాలను, రూట్ మ్యాప్ అన్ని ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని, ఎక్కడైనా రహదారి సమస్యలు ఉంటే వెంటనే ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. గ్రామపంచాయతీ ఎన్నికల పరిస్థితిని ఎప్పటికప్పుడు సీసీటీవీ ల ద్వారా 24 గంటలు పర్యవేక్షణ చేయాలని, వాహనాలు కదలికలు, ఆలస్యం లేకుండా ట్రాన్స్పోర్ట్ ప్లానింగ్ ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో అపరిచిత వ్యక్తుల కనిపిస్తే అదుపులోకి తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా పోలీసులు భద్రత కల్పించాలన్నారు. పోలింగ్ బూతులో ఏజెంట్ల ఆధ్వర్యంలో నిర్ధారించిన సమయానికి మాక్ పోలింగ్ నిర్వహించాలని, తర్వాత ఓటింగ్ ప్రారంభించాలని చెప్పారు. ఉదయం 7 గంటల నుంచి ఒంటిగంట వరకు ఓటింగ్ విధానం కొనసాగు తుందని ఒంటిగంటలోపు 100 మీటర్ల పరిధిలో ఓటు వేయడానికి వచ్చిన వారికి టోకెన్ జారీచేసి ఓటు వేసే విధంగా చూడాలన్నారు. కౌంటింగ్ కు ముందుగా వార్డు మెంబర్స్ కౌంట్ చేసిన తర్వాత సర్పంచి బ్యాలెట్ పేపర్ లెక్కించాలని, 25 ఓట్లను ఒక బండిల్స్ చేసి ఓట్లు లెక్కింపు చేయా లన్నారు. లెక్కించిన ఓట్ల శాతాన్ని ప్రతి రెండు గంటలకు ఒకసారి టీ పోల్లో అప్లోడ్ చేయాలన్నారు. ప్రతి ఓటరు తన ఓటు హక్కు వినియోగించేందుకు యంత్రాంగం నిష్పక్షపాతంగా పనిచేయాలని, ప్రతి అధికారి తన బాధ్యత నిబద్ధతగా నిర్వహిస్తే ఎన్నికలు సజావుగా సాగు తాయని అన్నారు. జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి ,తహసిల్దార్ వెంకటేష్,ఎంపీడీవో ఉమేష్ , ఆర్ ఐ తరుణ్ , ఎంపీ ఓ సుధాకర్, సిఐ నాగరాజు, ఎస్సై క్రాంతి కుమార్,ఏఎస్ఐ ఆంజనేయులు, గ్రామపంచాయతీ కార్యదర్శి సుభాన్,సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోండి

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 10**



స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మొదటి విడత పోలింగ్ సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గంలోని గ్రామ పంచాయతీలలో జరుగు నున్న పోలింగ్ లో ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిజమైన అభ్యర్థులకు ఓటు వేసి తమ ఓటును వినియోగించుకోవాలని నకిరేకల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలోని తన నివాసంలో స్థానిక సంస్థల ఎన్నికలపై మీడియాతో ఆయన మాట్లాడారు. సర్పంచ్ ఎన్నికల్లో ప్రతీ ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకోవాలని,ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా బాధ్యతగా పోలింగ్ బూత్ కి వెళ్లి ఓటెయ్యండి అని ఆయన ప్రజలను కోరారు.నకిరేకల్ నియోజకవర్గ ప్రజలంతా ఆలోచించి ఓటు వెయ్యండని, మీకు మంచి చేసే నాయకుడిని ఎన్నుకోండి, మీ కష్టసుఖాల్లో తోడుండే వ్యక్తికి అండగా నిలబడండి అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయింది.ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటినుండి పైసా పని చేయలేదు, ఎన్నికల సమయంలో మాత్రమే పథకాలు, హామీలు అంటూ ఆర్భాటం చేస్తోంది.రెండేళ్ల నుండి తట్టెడు మట్టి తియ్యని నాయకులు ఎన్నికలు రాగానే మాత్రం గంభీరపు మాటలు మాట్లాడటం అలవాటుగా మారిపోయింది.గత పదేండ్లలో కెసిఆర్ చేసిన అభివృద్ధి,సంక్షేమం తప్పా ఇంకెలాంటి పనులు ప్రస్తుత ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చెయ్యలేదు.కాంగ్రెస్ నాయకుల అవగాహనలోపంతో రాష్ట్రంలో గందరగోళ పరిస్థితులు తీసుకొచ్చారు.ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన ఎన్నికల్లో అలజడులు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారు.ఇప్పటికే నకిరేకల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ నాయకులు, స్థానిక పోలీసులు ఇబ్బందులకు గురిచేస్తున్నారు.నామినేషన్లు వేయకుండా, పోటీలో లేకుండా చేయాలని ఇప్పటికే విశ్వ ప్రయత్నాలు చేశారు. బిఆర్ఎస్ పార్టీ మద్దతుదారులను బెదిరింపులకు గురిచేస్తూ వారిని ఇబ్బందులు పెడుతున్నారు. కాంగ్రెస్ గుండాలకు పోలీసులు వత్తాసు పలకడమే కాకుండా అధికార పార్టీకి దాసోహం అయ్యి బిఆర్ఎస్ పార్టీ మద్దతుదారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేసింది ఏమీలేకే ఇలాంటి పనులకు వారి పార్టీ నాయకులు తెరలేపారు.కాంగ్రెస్ పార్టీ ఈ రెండేళ్ల పాలనలో అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు, మహిళలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది.ప్రభుత్వ ఉద్యోగులు అప్పు తెచ్చిమరీ గ్రామ పంచాయతీకి ఖర్చు చేయాల్సిన పరిస్థితి రేవంత్ రెడ్డి హయంలో దాపురించింది.బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టాం.నకిరేకల్ లో వంద పడకల ఆసుపత్రి, అయిటిపాముల లిఫ్ట్, నార్కట్ పల్లి, రామన్నపేట, నకిరేకల్ లో సెంట్రల్ లైటింగ్ డివైడర్ పనులు ప్రారంభించాం.కుల సంఘ భవనాలు, కమ్యూనిటీ హాల్స్, హెల్త్ సబ్ సెంటర్ లు, జూనియర్ కాలేజీ, డిగ్రీ కళాశాల భవనం వంటి అనేక పనులు మేము ప్రారంభించాం.కోట్ల రూపాయలతో గ్రామాల్లో అభివృద్ధి పనులు పూర్తి చేశాం.పోలీసులను, అధికార యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకొని ఎన్నికల్లో గెలవాలని కాంగ్రెస్ నాయకులు అనుకుంటున్నారు.ఎవరెన్ని చేసినా ప్రజలు స్పష్టమైన అవగాహనతో ఉన్నారని, మార్పు మార్పు అంటూ కాంగ్రెస్ పార్టీకి ఓటేసి మోసపోయామని ప్రజలు గ్రహించారని అన్నారు. మీ తరుపున, మీకోసం ప్రశ్నించే బిఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థులకు ఓటేసి గెలిపించండి.మీ ఇంటి మనిషిలా వారితో దగ్గరుండి పని చేయించే బాధ్యత నేను తీసుకుంటా అని ప్రజలకు హామీ ఇచ్చారు.

## గోడపత్రిక ఆవిష్కరణ

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 10** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 22,23 న జరగబోయే విశ్వవిద్యాలయ విద్యార్థుల సమ్మేళన పోస్టర్ ను విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల్ రవి చేతుల మీదుగా బుధవారం ఆవిష్క రించడం జరిగింది. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు హనుమాన్ మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయంలో జరగబోయే విశ్వవిద్యాలయ విద్యార్థుల సమ్మేళనాన్ని విద్యార్థులు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో యూని వర్సిటీ విద్యార్థి నాయ కులు సూర్య, విజయ్, వెంకటేష్, సాయి, సంపత్, సతీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.






## గ్రామపంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

### ఎంపీడీవో పెరుమాళ్ల జ్ఞాన ప్రకాష్ రావు



**కట్టంగూర్, డిసెంబర్ 10, ప్రభాతవార్త,** కట్టంగూర్ మండలంలో గురువారం గ్రామ పంచాయితీ ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎంపీడీవో పెరుమాళ్ల జ్ఞానప్రకాశావు బుధవారం తెలిపారు. మండలంలోని మొత్తం 22 జీపీలకు మల్లారం, దుగినవెల్లి గ్రామాలు ఏకగ్రీవం కాగా 20 గ్రామ పంచాయితీల్లో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు అన్ని పూర్తయ్యాయి. 201 పోలింగ్ కేంద్రాల్లో 201 మంది స్టేజ్2 పోలింగ్ అధికారులు, ఓపీఓలు 486 మంది, పోలీసు సిబ్బంది 130 మంది చొప్పున మొత్తం 817 మంది సిబ్బందితో పాటు నలుగురు జోనల్ అధికారులను నియమించారు. 8 రూట్లలలో 15 ప్రవేటు పాఠశాలల బస్సులను ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణలో పాల్గొనే సిబ్బంది ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్ కు చేరుకుని రిపోర్ట్ చేశారు. మండలంలో 76 మంది సర్పంచ్ అభ్యర్థులు, 460 వార్డు సభ్యులు తమ అదృష్టాన్ని గురువారం పరీక్షించుకోనున్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది బుధవారం సాయంత్రానికి ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలకు పోలింగు సామాగ్రిని తీసుకొని బస్సులలో పోలీసు ప్రొటెక్షన్ తో తరలివెళ్లారు. పోలింగ్, కౌటింగ్ కేంద్రాల్లో ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు తగు చర్యలు తీసుకున్నారు. బుధవారం సాయంత్రం నుంచే పోలింగ్ కేంద్రాలను పోలీసు సిబ్బంది తమ ఆధీనంలోకి తీసుకున్నారు.

## ఆలయ ధర్మకర్తగా రఘురాం మూర్తి

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 10**



నార్కెట్పల్లి మండల కేంద్రంలోని శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానం పాలక మండలిలో పట్టణ కేంద్రానికి చెందిన రఘురామమూర్తికి చోటు లభించింది. నార్కట్పల్లికి చెందిన రఘురాం మూర్తిని అయ్యప్ప స్వామి దేవస్థానం ధర్మకర్త గా నియమిస్తూ ఆలయ కమిటీ ఛైర్మన్ బెల్లి వెంకటేశ్వర్లు గురు స్వామి బుధవారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు.అనంతరం ధర్మకర్తగా ఎన్నికైన కురుమళ్ళ రఘురాంమూర్తి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన ధర్మకర్తగా ఎన్నికైన రఘురాంమూర్తి మాట్లాడుతూ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానం అభివృద్ధి కొరకు తన వంతు పూర్తి సహకారం అందజేస్తానని హామీ ఇచ్చారు. తన నియమకానికి కృషి చేసిన గ్రామ పెద్దలకు,ఆలయ కమిటీ ఛైర్మన్ బెల్లి వెంకటేశ్వర్లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 10** నల్గొండ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా మొదటి విడతన 14 మండలాలలోని 318 గ్రామపంచాయతీలలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.బుధవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని జూలకంటి ఇంద్రారెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ, స్వీకరణ (డి ఆర్ సి) కేంద్రాన్ని తనిఖీ చేశారు. మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో విధులు నిర్వహించేందుకు సుమారు 7000 మంది సిబ్బందిని నియమించడం జరిగిందని ,ఈ ఎన్నికలలో 5600 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని తెలిపారు. ప్రతి మండలానికి ఒక డిఆర్సి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, అంతేకాక ఒక్కో మండలానికి రూట్ అధికారులతో పాటు, ఇద్దరు లేదా ముగ్గురు జోనల్ అధికారులను సైతం నియమించామని ,ఎన్నికల సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు కలెక్టర్ కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి టి పోల్ లో పోలింగ్ శాతాన్ని నమోదు చేసేందుకు ఏర్పాట్లు చేశామని, పోలింగ్ సిబ్బంది బుధవారం సాయంత్రమే సంబంధిత పోలింగ్ కేంద్రాలకు వెళ్తారని, వారికి అవసరమైన భోజనం, వసతి అన్ని ఏర్పాట్లు చేశామని, అంతేకాక ప్రత్యేకంగా వారికి ఉపయోగపడే బ్రష్,పేస్ట్ వంటివాటితో కిట్ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ సిబ్బంది స్టాచ్యుటరీ, నాన్ స్టాచ్యుటరీ మెటీరియల్ ను సరిగా చూసుకోవాలని, ఒకవేళ ఏదైనా మెటీరియల్ సరిపోకపోతే తక్షణమే ఎంపీడీవోను లేదా డిఆర్డిఓను సంప్రదించాలన్నారు. పోలింగ్ నిర్వహణ సమయంలో ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా చూడాలని, పోలింగ్ కేంద్రం నుండి ఎలాంటి పేపర్లు బయటకు వెళ్లకుండా చూసుకోవాలన్నారు. ఎన్నికల సంఘం



నిర్దేశించిన ప్రకారం పోలింగ్ ను ప్రారంభించాలని, ఒకసారి ప్రతిపాదించిన ఏజెంట్లను ఎట్టి పరిస్థితులను మార్చవద్దని అన్నారు. టెండర్, ఛాలెంజ్ ఓట్ల విషయంలో పూర్తి జాగ్రత్తగా ఉండాలని, ఏవైనా గొడవలు జరిగేందుకు ఆస్కారం ఉంటే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఎవరికైనా వైద్య పరమైన అత్యవసర పరిస్థితి ఏర్పడితే తక్షణమే పిహెచ్ సి డాక్టర్ కు సమాచారం అందించాలని తెలిపారు. ప్రతి పోలింగ్ టీము వారికి సంబంధించిన రూటు, జోనల్ అధికారుల ఫోన్ నంబర్లు కలిగి ఉండాలని చెప్పారు. ఓటర్లు ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం ఆమోదించిన 14 కార్డులలో ఏదో ఒక కార్డును గుర్తింపుగా చూపించి ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అనుమతించాలన్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే కౌంటింగ్ కు ఏర్పాటు చేయాలని, వెంటనే ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి చేయాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు, పశుసంవర్ధక శాఖ అధికారి రమేష్ ,తహసిల్దార్ పరుశురాం, ఎంపీడీవో యాకూబ్ తదితరులు ఉన్నారు.

# ఎన్నికల విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**ఎన్నికలను ప్రశాంత వాతావరణలో నిస్పక్షపాత నిర్వహణే లక్ష్యంగా పని చేయాలి**

**విజయోత్సవ ఊరేగింపులు, ర్యాలీలకు అనుమతి లేదు**

**జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**



**నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త డిసెంబర్ 10** జిల్లాలో రేపు 11వ తేదీన మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల జరగనున్న నేపథ్యం లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో, నిస్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించు కునేలా పోలీస్ అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా యస్పి అన్నారు.ఎన్నికల విధులు నిర్వహించే పోలీసు అధికారులు,సిబ్బంది అందరూ ఎన్నికల సంఘం నియంత్రణ,పర్యవేక్షణ మరియు క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు. ఎలక్షన్స్ సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ రోజు,ఎలక్షన్ తర్వాత కౌంటింగ్ పూర్తి అయ్యే వరకు అప్రమత్తంగా ఉండా లి. పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజు, పోలింగ్ కేంద్రాల దగ్గరా పాటించాల్సిన నియమాలను తెలియజేశారు. పోలీస్ అధికారులు ఎలక్షన్ సమయంలో సమస్యలు సృష్టించే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజు పోలింగ్ స్టేషన్ల దగ్గర 163 (బి.యన్.ఎస్.ఎస్) యాక్ట్ అమల్లో ఉంటుందని, పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల లోపల ఎవ్వరినీ రానివ్వకూడదని ఓటు హక్కు వినియోగించుకోనే వారు పోలింగ్ కేంద్రాల కు ఎట్టి పరిస్థితిలో సెల్ ఫోన్లు, ఇంక్ బాటిల్స్,ఇతర హాని కలిగించే వస్తువులు తీసుకురాకుండా జాగ్రత్తగా తనిఖీ చేయాలని అన్నారు. ఏదైనా సమస్య వస్తె వెంటనే సంబంధిత అధికారులు సమాచారం అందించాలని అన్నారు. ఎన్నికల రోజు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మొబైల్ రూట్ లలో ఏదైనా ఇన్సిడెంట్ జరిగితే క్షణాలలో రూట్ మొబైల్ టీమ్ లు అక్కడకు చేరుకొని సమస్యను పరిష్కరించగలగాలి అని అందుకు లోకల్ ఎస్పై, రూట్ మొబైల్ ఇంచార్జి అధికారి కమ్యూనికేషన్ లో ఉంటూ కో ఆర్డినేషన్ చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా ఆయా పోలీస్ స్టేషన్ పరిదిలో ఉన్న మొబైల్ రూట్ లను, వాటి పరిధిలో కి వచ్చే గ్రామాలు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వివరాలను, ఆక్కడ నియమించిన పోలీస్ అధికారుల వివరాలను పరిశీలించి ఆయా రూట్ లలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ ఊరేగింపు,ర్యాలీలకు అనుమతి లేదని ఈ సందర్భంగా తెలియజేసారు.

# నల్గొండ జిల్లాలో ఊపందుకున్న ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ ల దరఖాస్తులు

**జిల్లా కలెక్టర్ చొరవతో 6 రోజుల్లో 6 శాతం నుండి 28కి చేరుకున్న దరఖాస్తులు.**

**పీఏ పల్లిలో అత్యధికంగా 90 దరఖాస్తులు.**

**అర్హులైన విద్యార్థులందరికీ ప్రిమెట్రిక్ స్కాలర్షిప్‌లు వచ్చేందుకు కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ .ప్రతినిధి .ప్రభాతవార్త డిసెంబర్ 10** జిల్లాలోని పేద విద్యార్థులు ఉపకార వేతనాలు పొందేందుకుగాను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. జిల్లాలో మండలాల వారిగా 13,194 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించాల్సి ఉండగా, గత వారం వరకు కేవలం 6 మాత్రమే ఉన్న ఉపకార వేతనాల దరఖాస్తులు 6 రోజుల్లో 28 శాతానికి పెరిగాయి. ఇందుకు జిల్లా కలెక్టర్ వారంలో రెండుసార్లు ఉపకార వేతనాలపై విద్యాశాఖ అధికారులు, సంక్షేమ అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశాలు నిర్వహించి దరఖాస్తుల అప్ లోడ్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. ప్రత్యేకించి పీఏ పల్లి మండలంలో 90 శాతం దరఖాస్తుల స్వీకరణను పూర్తి చేసి ముందు వరుసలో నిలిచింది. అనంతరం తిరుమలగిరి సాగర్, ఇతర మండలాలు దరఖాస్తుల స్వీకరణ లో ముందున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో పేద వర్గాల నుంచి వచ్చిన విద్యార్థులు ఉంటారని, అందువల్ల వారందరూ ఉపకార వేతనాలు పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రత్యేకించి హెడ్మాస్టర్లు విద్యార్థులతో బ్యాంకు ఖాతాలు ప్రారంభించి కులము ధ్రువపత్రాలు ఇతర ధ్రువ పత్రాలతో ఉపకార వేతనాలకు దరఖాస్తు చేయించా లన్నారు. ఇందుకు గాను విద్యాశాఖ అధికారులు బ్యాంకు అధికారులు, రెవెన్యూ, సంక్షేమ అధికారులతో సమన్వయం చేసుకుని త్వరితగతన ఉపకార వేతనాలకు దరఖాస్తులు చేసుకునేలా చూడాల్సిన బాధ్యత ఉందని ,సాధ్యమైనంత త్వరగా నూటికి నూరు శాతం ఉపకార వేతనాలు పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు 13194 గాను, 3711 మంది విద్యార్థులు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకున్నారని, తక్కిన వారి చేత దరఖాస్తులను సమర్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె ప్రకటనలో కోరారు.ఇం దుకు విద్యాశాఖ అధికారుల తో పాటు, సంక్షేమ శాఖ అధికారులు ,బ్యాంక్ అధికారులు సహకరించాలని, తహసిల్దారులు సైతం విద్యార్థులకు అవసరమైన కుల ధ్రువపత్రాలను జాప్యం లేకుండా జారీ చేయాలని చెప్పారు.

## నల్లగొండ వార్త

# పార్టీ వ్యతిరేక విధానాలకు పాల్పడితే కఠిన చర్యలు

**సముద్రాల నగేష్**



**చింతపల్లి డిశంబర్ 10ప్రభాతవార్త :** పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు సముద్రాల నగేష్ అన్నారు.బుధవారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ..బిజెపి పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా పని చేస్తున్న తీదేడు గ్రామానికి చెందిన కలగోని రాజు ను బిజెపి పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. బీజేపీ పార్టీలోనే ఉంటూ పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేయడం, పార్టీ నియమ నిబంధ నలను పాటించకపోవడం, పార్టీ ఆదేశాలను అతిక్రమించడం తదితర కారణాలతో పార్టీ నుంచి బహిష్కరించినట్లు ఆయన తెలిపారు.భాజపా నాయకులం అని చెప్పి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సస్పెన్షన్ తప్పదని హెచ్చరించారు.పంచాయతీ ఎన్నికల్లో భాజపా పార్టీ పై అభ్యర్థులపై ఎవరైనా తప్పుడు ప్రచారం చేసిన పార్టీ నాయకులు ఎవరైనా ధిక్కరిస్తే వారు ఎంతటి వారైనా వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కనీసం ఇప్పటికైన కొంత మంది పార్టీ నాయకులు వ్యవహరించే తీరు మార్చుకోవాలని సూచించారు.

# ఎన్నికల నిర్వహణకు 2000 మందితో పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు .

**సమస్యాత్మక పోలింగ్ కేంద్రం అప్పాజీ పేట గ్రామాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ**

**శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు**

**జిల్లా యస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ .**

**నల్గొండ రూరల్, డిసెంబర్ 10, ప్రభాత వార్త:** నల్గొండ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించడం జరిగిందని ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు.నల్లగొండ రూరల్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రమైన అప్పాజీ పేట గ్రామం సందర్శించి మాట్లాడుతూ.. మొదటి విడతలో భాగంగా 318 గ్రామ పంచాయితీలలో 466 పోలింగ్ కేంద్రాలు, 2870 పోలింగ్ స్టేషన్ లలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రతి మండలానికి సూమరు 150 చొప్పున 2000 మంది పోలీస్ సిబ్బందితో రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు.జిల్లాలో ప్రశాంత వాతావరణం లో ఎన్నికలు నిర్వహించుటకు క్రిటికల్ పోలింగ్ గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించి ఎన్నికలపై ప్రజల్లో భరోసా కల్పించడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ కేసులలోనున్న రౌడీషీటర్స్, త్రిపుల్ మంగ్లర్స్,ను 1141 మందిని చేయడం జరిగిందని అన్నారు.ఎన్నికల సమయంలో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన, గొడవలు, అల్లర్లు సృష్టించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని 100 మీటర్ల వద్ద 200 మీటర్ల వద్ద ప్రత్యేక నియమ నిబంధనలు ఉంటాయని వాటిని పాటించాలని, ప్రజల అనవసరంగా గుమిగూడి ఉండరాదని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలోనికి సెల్ఫోన్లు, వాటర్ బాటిల్ లు, ఇంకు బాటిల్లు, పెన్నులు, అగ్నికి సంబంధించిన వాటికి అనుమతులు ఉండవని తెలిపారు. ఎలాంటి సమాచారం అయినా డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని కోరారు .



# పర్యావరణ రహితమైన పోలింగ్ కేంద్రాలు సిద్ధం

.జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త



: జిల్లాలోపోలింగ్ కేంద్రాల వద్ద పచ్చని మొక్కలు, పూలతో ఆహ్లాదకరమైన వాతావరణం లో ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతరావు ఓటర్లను కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత పోలింగ్ జరిగే ఆలేరు , ఆత్మకూరు, బొమ్మలరామారం, రాజాపేట , తుర్కపల్లి, యాదగిరిగుట్ట మండలాల్లో గ్రీన్ మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆలేరు మండలం శారాజీపేట .ఆత్మకూరు మండలం సర్వేపల్లి , బొమ్మల రామారం మండలం పక్కీరుగూడెం,రాజాపేట మండలం నర్సాపూర్, యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో గ్రీన్ మోడల్ పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేశారు.అందులో భాగంగా పోలింగ్




కేంద్రంలో ప్లాస్టిక్స్ రహిత వస్తువులను ఉపయోగించడం , పోలింగ్ కేంద్రం ఎంట్రెన్స్ లో పూలతో అలంకరణ,బయట నుండి బూత్ వరకు పచ్చని మొక్కలు , కొబ్బరి మట్టలతో అలంకరణ ఏర్పాటు చేయడం. వృద్ధులకి, దివ్యాంగులకు వీల్ చైర్ సౌకర్యం కల్పించడం. చిన్న పిల్లల తల్లుల కోసం ప్రత్యేకంగా కుర్చీలు ఏర్పాటు చేయడం, లంచ్ సమయంలో ప్లాస్టిక్ ప్లేట్ లు కాకుండా అరటి ఆకులు లేదా ఎండు విస్తరాకులు వాడాలని చెప్పడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ చెప్పారు .గ్రీన్ మోడల్ పోలింగ్ కేంద్రం లో భాగంగా ఆలేరు మండలం శారాజీ పేట గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని చెప్పారు.ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ మొదలు పెట్టాలని సూచించారు. ఉదయాన్నే ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం వచ్చే ఓటర్లకి పూల మొక్కలతో స్వాగతం పలకాలని సూచించారు.ఓటర్ ల పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించామన్నారు.




## ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకు అందరూ సహకరించాలి

త్రిపురారం,డిసెంబర్ 10. ప్రభాతవార్త:



మండలంలో ఈనెల 14న నిర్వహించనున్న గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికల్లో ప్రజలందరూ సహకరించి ప్రశాంతమైన ఎన్నికలు జరిగేలా చూడాలని ఎస్సై కైగూ రి నరేష్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గం నిర్దేశాల మేరకు పోలీస్ శాఖ ఎన్నికల ప్రశాంత నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టిందని అందులో భాగంగానే అన్ని గ్రామాల్లో పోలీసులకు ఎన్నికల నిర్వహణ శాంతిభద్రతపై అవగాహన కల్పించడంతోపాటు అనుమానాస్పద ప్రాంతాలు, వ్యక్తులపై నిఘా పెట్టిందన్నారు. పోలీస్ పెట్రోలింగ్ పెంచడంతోపాటు అవసరమున్న చోట పికెటింగ్ ఏర్పాటు చేసి ముందస్తుగా పాత నేరస్తులను, రౌడీ షీటర్లను ని బైండవర్ చేసి వారికి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. ఎన్నికల కారణంగా గ్రామాలలో ప్రశాంత జీవనానికి ఆటంకం కల్పించకుండా శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే పోలీస్ కేసులవుతాయన్నారు. ఎన్నికల కోసం రాజకీయ ఉద్దేశాలతో ఘర్షణలకు పాల్పడి మానవ, స్నేహ సంబంధాలను దూరం చేసుకోవద్దన్నారు. ఎన్నికల సమయంలో కేసులు నమోదు అయితే వారిపై ప్రతి ఎన్నికల్లో నిఘా ఉండటంతో పాటు ముందస్తు చర్యలు ఉంటాయన్నారు. పోలింగ్ సమయంలో పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుం దని 144 సెక్షన్ ప్రకారం ప్రజలు ఒకేచోట సమూహంగా కనిపించవద్దన్నారు. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయకుండా కుల,మత ప్రాంతీయ ప్రాతిపదికన విభజించకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలన్నారు. ఓటర్లను భయపెట్టడం, డబ్బు, మద్యం, కానుకలు పంచడం పై పటిష్టమైన నిఘా ఉంటుందని అలాంటి వాటిపై 100 కాల్ కు గాని తమకు గానీ ఫోన్ చేయాలన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి అభివృద్ధికి బాటలు వేయండి

**ఎమ్మెల్యే జయ వీర్.**

త్రిపురారం, డిసెంబర్ 10. ప్రభాతవార్త:.

గ్రామాల సత్వర, సమగ్రాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూ రు జయ వీర్ రెడ్డి అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని నీలాయిగూడెం, అంజనపల్లి, రాగడప, లచ్చ తండా, కాపు వారి గూడెం, డొంక తండా, అప్పలమ్మ గూడెం, బొ ర్రాయి పాలెం గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని, గ్రామాలలో మౌలిక



వసతుల కల్పన కు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే పార్టీ అభ్యర్థులను ఆదరించి, అభిమానించి గెలిపించుకోవాలన్నారు. . ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, నాయకులు అనుము ల శ్రీనివాస్ రెడ్డి, అనంతరెడ్డి తదితరులున్నారు.

## నేర నివారణ చట్టాలు సామాన్యులకే కాదు ఆ చట్టాన్ని అమలు చేయాల్సిన పోలీసులకు కూడా వర్తిస్తాయి.

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ


.సూర్యాపేట, డిసెంబర్10, ప్రభాతవార్త



:స్థానిక సూర్యపేట జిల్లా కేంద్రంలో బాలాజీ గ్రాండ్ హోటల్ బ్రాకెట్ హాల్లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా కమిటీ యాతాకుల రాజన్న మాదిగ అధ్యక్షతన,మీడియా సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలో ఆత్మగౌరవ అస్తిత్వ పోరాటాల యోధుడు సామాజిక పరివర్తకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో అదే సమయంలో దేశంలో జరుగుతున్న లాకప్ డెత్ లకు ముగింపు పలకాలి. లాకప్ డెత్ లో నిందితులను అనబడుతున్న పోలీసులు పోలీసు అధికారులు వాళ్ళు ఏ కులమైనా వాళ్ళు ఏ మతమైనా వాళ్ళు ఏ ప్రాంతమైన వాళ్ళ పట్ల కఠినంగా వ్యవహరించాలి నేర నివారణ చట్టాలు సామాన్యులకే కాదు ఆ చట్టాన్ని అమలు చేయాల్సిన పోలీసులకు కూడా వర్తిస్తాయి. సామాన్యులకు నేరాలు చేస్తే ఒక రకమైన చట్టం పోలీసులకు నేరాలు చేస్తే మరో రకమైన చట్టం మన రాజ్యాంగంలో లేవు అయితే ఈ లాక్ అప్ డెత్ లకు కారకుల అనబడుతున్న పోలీసులు పోలీసు అధికారులకు ఎక్కడ వాళ్లను 90!! అరెస్టోకి తీసుకోవట్లేదు 1!! కూడా వాళ్లకు శిక్షలు పడటం లేదు సామాన్యులకు చట్టాల మీద అవగాహన ఉండదు . వాళ్ళు తెలిసో తెలియకో నేరాలకు పాల్పడితే 100.కు 100!! వాళ్లు ఏ నేరాలు పాల్పడ్డారో ఆ నేరాల కింద వాళ్ళు నిందితులగా అరెస్ట్ అవుతున్నారు. అదే సమయంలో మినిమం 30 నుంచి 40!! వాళ్లకు శిక్షలు కూడా పడుతున్నాయి.కానీ ఇక్కడ లాకప్ డెత్ కు కారకులైన అందుకు లాక్ అప్ డెత్ కు ఇవాళ కోదాడలో జరిగిన కర్ల రాజేష్ పరిస్థితి స్పష్టంగా అర్థం పడుతుంది చూడండి కర్ల రాజేష్ మీద వాస్తవానికి ఆయనకు పోలీసుల విచారణ తెలిన కూడా ప్రత్యక్షంగా నేరానికి సంబంధం లేకపోయినా ఈ ఘాతుకానికి పాటుపడ్డ పోలీసుల మీద ఎలాంటి చర్యలు లేవు. నేటికీ ఈ జిల్లా ఎస్పీ గారు ప్రజలకు మంచి చేస్తున్నమని తానా అనుకోవడం కాదు ప్రజలు చెప్పాలిఎంతటి ఎంతటి ఉన్నత స్థాయిలో ఉన్న ప్రజలకు సమాధానం చెప్పే స్థానంలో మీరు ఉన్నారు అందుకు అభాగ్యుడైన ఎలాంటి నేరం చేయని కర్ల రాజేష్ ని కొట్టి చంపింది పోలీసు లేనని అనేక ఆధారాలు ఉన్నాయి. ఇప్పటికైనా చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే ఒక కోదాడ సూర్యాపేట జిల్లా వ్యాప్తంగానే కాదు దీన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై జరుగుతున్న లాకప్ దత్తుల పైన ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలోమాదిగ లాయర్ల ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జయకర్ మాదిగ వీరదాసు వెంకటరత్నం మాదిగ. ఎమ్మార్పీఎస్ నాయకులుచింతలపాటి చిన్న శ్రీరాములు, ఎర్ర వీరస్వామి మాదిగ బకరం శ్రీనివాస్ మాదిగ చింత వినయ్, నల్ల చంద్ర స్వామి మాదిగ, బోడ శ్రీరాములు మాదిగ ,రాగల్ల ఉపేందర్ మాదిగ, బొజ్జ సైదులు మాదిగ, బొజ్జ దేవయ్య, ధైద శ్రీను, సిరివంగి లింగస్వామి, వల్దాస్ జానీ జై మాదిగ,వల్దాస్ శీను రెబల్, చెరుకుపల్లి కిరణ్ ,సతీష, ములుగురి రాజు, మోహన్ మొండి కత్తి మనోజ్, పనికర గణేష్ ధర్మారపు శ్రీనివాస్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గుర్రంపోడు మండలంలో ఐదు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం

గుర్రంపోడు, ప్రభాతవార్త, డిసెంబర్ 10:





గుర్రంపోడు మండలంలో నామినేషన్ల ఉపసం హరణ ఐదు గ్రామపం చాయ తీలు ఏకగ్రీవం ఏ్రైనట్లు అధి కారులు ప్రకటించారు. మం డలంలో ముల్కలపల్లి సర్పంచ్ గా బొడ్డుపల్లి లిం గస్వామి, ఎల్లమో నిగూడెం సర్పంచ్ గా వాడపల్లి వెంకన్న, కట్ట వారిగూడెం సర్పంచ్ గా చాడ ప్రమీల చక్రవర్తి, బుద్ధ రెడ్డిగూడెం సర్పంచ్ గా సింగం బాలకృష్ణ, మైలాపురం సర్పంచ్ గా కట్ట వెంకటరెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అది కారులు ప్రకటించారు. నామి నేషన్ల ఉపసంహరణ అన ంతరం ఈ గ్రామాలలో ఒక్క నామి నేషన్ మాత్రమే ఉండ డంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు తెలిపారు. ఏకగ్రీవంగా సర్పంచ్లు ఎన్నికైన గ్రామ ాల్లో మహిళాపురంలో నాలుగు వార్డులకు కట్టవారిగూడెంలో ఒక వార్డుకు అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మిగతా ఏకగ్రీవ సర్పంచుల గ్రామపంచాయతీల్లో వార్డులు ఏకగ్రీవమయ్యాయి.

# బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో అరికట్టాలి

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫి**

**మహబూబాబాద్ టౌన్,డిసెంబర్10,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టడానికి ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలు గట్టి కృషి సల్పాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక కోర్టు ఎదుట నిర్వహించిన బాల్ వివాహ్ ముక్త్ భారత్ క్యాంపెయిన్‌లో పాల్గొన్న జడ్జి మాట్లాడుతూ సమాజం సంతోషంగా మనుగడ సాగించడానికి వివిధ చట్టాలు చేశారని చట్టాలు ఉల్లంఘించినట్లైతే సంతోషం దూరం అవడమే కాకుండా శిక్షలు అనుభవించాల్సి వస్తుందన్నారు. 2006లోనే బాల్య వివాహాలను నిరోదిస్తూ చట్టం వచ్చినప్పటికీ అది నేటికి పూర్తిగా అమలుకు నోచుకోవట్లేదని అన్నారు. సీనియర్ సివిల్ జడ్జి షాకెల్లి శాలిని మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు వందరోజుల క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని ఈ క్యాంపెయిన్‌లో ఉచిత న్యాయ సేవల టోల్ ఫ్రీ నెంబర్ 15100, చైల్డ్‌లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098, ప్రత్యేక శిక్షణ



తరగతులు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సంతకాల ఉద్యమాన్ని, సెల్ఫీపాయింట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు స్వాతి మురారి, కృష్ణతేజ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రేమ్‌చందర్‌రావు, జిల్లా సంక్షేమ అధికారిని సబిత, చైల్డ్‌వెల్ఫేర్ అధ్యక్షురాలు డాక్టర్ నాగవాణి, న్యాయవ్యాదులు, పారా లీగల్ వాలంటీర్లు, కక్షిదారులు, సాధారణ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వజ్జ సమతను గెలిపించాలి

**-అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటే గ్రామాల అభివృద్ధి**

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**బయ్యారం,డిసెంబర్10,ప్రభాతవార్త:**

సిపిఎం, సిపిఐ పార్టీలు బలపర్చిన కాంగ్రెస్ పార్టీ బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి వజ్జ సమత లేడీస్ పర్సు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఓటర్లను కోరారు. బుధవారం సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డితో కలసి పంచాయతీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీకి సంబందం లేని వ్యక్తులు మేము కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులమని వస్తారని వారిని నమ్మవద్దని సూచించారు. గత రెండేళ్లుగా మనం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వల్ల ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై నమ్మకం పెరిగిందన్నారు. అధికార పార్టీ అభ్యర్థులను



గెలిపించుకుంటే గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. ప్రజా ప్రభుత్వం రెండేళ్లలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించిందని, ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిస్తే భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నంబూరి మధు, రాజయ్య, శ్రీను, నరేందర్, చంద్రారెడ్డి, శ్రీను, శైలజరెడ్డి, సంపత్, రవి, సుధాకర్‌రెడ్డి, సుమన్, నర్సయ్య, వెంకన్న, ఉపేందర్, నిర్మలరెడ్డి, కత్తిరమేష్, కళింగరెడ్డి, భాష, జాని, కమల్, అలెక్స్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మూడ్ అమలను గెలిపించాలి

***-పనిచేసే వారికి పట్టం కట్టండి.. అభివృద్ధికి దోహదపడండి***

-ఎమ్మెల్యే కోరం కనకయ్య

**బయ్యారం,డిసెంబర్10,ప్రభాతవార్త:**

సిపిఐ, సిపిఎం పార్టీలు బలపర్చిన కాంగ్రెస్ పార్టీ జగ్గుతండా సర్పంచ్ అభ్యర్థి మూడ్ అమలను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఓటర్లను కోరారు. బుధవారం మండలంలోని జగ్గుతండా పంచాయతీ పరిధిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లలో ప్రతి గ్రామానికి జరిగిన అభివృద్ధి, అర్హులైన పేదలకు లబ్ధి దృష్టిలో పెట్టుకొని అభివృద్ధిలో దూసుకుపోతున్న సిపిఐ, సిపిఎం పార్టీలు బలపర్చిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మూడ్ అమల బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇతరులు కూడా కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకొని ఓటర్లను అయోమయానికి గురిచేస్తున్నారని వారిని ఎవరు కూడా నమ్మొద్దన్నారు. మరో పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్, వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మరింత



ఉత్సాహంతో పనిచేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, రుణమాఫి, ఆరోగ్యశ్రీ తదితర పథకాలు అందజేశామన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, తిరుమల ప్రభాకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, నాగేశ్వరరావు, రాజయ్య, శ్రీను, పద్మ, వెంకటపతి, కవిత, రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ జిల్లా నాయకుని జన్మదిన వేడుకలు

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లా సిపిఐ నాయకులు చిందిరాల జ్ఞానేశ్వర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక నెహ్రూసెంటర్‌లో ఆయా పార్టీల నాయకులు, అభిమానులు, వ్యాపారస్థులు, సెల్‌పాయింట్ యజమానులు కేక్ కట్‌చేసి పూష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు బాణాసంచా పేల్చి అభిమాన నాయకునికి పెద్దఎత్తున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మరిన్ని ఉన్నత పదవులు అదిరోహించి నిండు నేరేళ్లు సంతోషంగా ఉండాలని పలువురు ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు పాండురంగయ్య, నాయకులు అజయ్‌సారథి, జంగాల విజయ్, నాళ్ల నర్సింహరావు, చిందిరాల ఉమాశంకర్, గిరిధర్‌గుప్తా, మహ్మద్ ముస్తాఫా, నాళ్ల వీరన్న, హేమచందర్, నాయకులు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# విద్యార్థులకు భవిష్యత్తుపై మార్గదర్శకత్వం



**చిన్నగూడూరు,డిసెంబర్10,ప్రభాతవార్త:**

మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల భవిష్యత్ ఉన్నత విద్యా, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించే మార్గదర్శకత్వం అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ఆసక్తులు, ప్రతిభకు అనుగుణంగా సరైన కోర్సులు, పోటీ పరీక్షలు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో లభ్యమయ్యే అవకాశాల అవగాహన కల్పించారు. వక్తలుగా కాశీం, వరుణ్ హాజరై విద్యార్థులకు భవిష్యత్‌కు లక్ష్య నిర్ధారణ, సమయ నిర్వహణ, నైపుణ్యాభివృద్ధి ప్రాముఖ్యతపై ఉపయోగకరమైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉషా శ్రీ మాట్లాడుతూ విద్యార్థుల ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని తమ కేరీర్ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, ఉపేందర్, రమాదేవి, శ్రీనివాస్, విద్యార్థులను ప్రోత్సహించారు.

# స్థానిక ఎన్నికలకు సర్వం సిద్ధం

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లాలో స్థానిక ఎన్నికల్లో ఏర్పాట్లను సర్వం సిద్ధం చేశారు. జిల్లాలో మొత్తం 4110 పోలింగ్ స్టేషన్లలో మొదటి విడతలో 146సర్పంచ్ స్థానాలు, 1072వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. రెండవ విడతలో 143సర్పంచ్, 1109వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. మూడవ విడతలో 150సర్పంచ్, 1140వార్డు స్థానాలకు ఎన్నికల జరగనున్నాయి. ఈ మూడు విడుతల్లో 43సర్పంచ్ స్థానాలు, 789వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. 200మంది ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రానికి ఒక పిఓ, ఒక ఓపిఓ, 201నుండి 400మంది ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రానికి ఒక పిఓ, ఇద్దరు ఓపిఓలు, 401నుండి650ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రానికి ఒక పిఓ, ముగునగరు ఓపిఓలు పోలింగ్ సిబ్బంది విధులు నిర్వహించనున్నారు. పది మంది మైక్రో అబ్జర్వర్లతో పాటు ఐదుగురు రిజర్వ్, 122 సీసీ కెమెరాల ద్వారా వెబ్ కాస్టింగ్, మొదటి విడుతలో 1753బ్యాలెట్ బాక్సులు కేటాయించారు. మొదటి విడుతలో ఐదు మండలాలకు 49రూట్ అధికారులు, 15జోనల్ అధికారులు, రెండవ విడతలో ఏడు మండలాలకు 69రూట్ అధికారులు, 14జోనల్ అధికారులను నియమించారు. ప్రతి మండలానికి ఒక పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

# ఎన్నికల సామాగ్రి పంపిణి

**-పరిశీలించిన కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జిల్లాలో మొదటి విడుత ఎన్నికల జరుగనున్న ఐదు మండలాలు కేసముద్రం, గూడూరు, మహబూబాబాద్, నెల్లికుదురు, ఇనుగుర్తిలో జరిగే ఎన్నికలకు సంబందించిన ఎన్నికల విదుల్లో పాల్గొనే సిబ్బందికి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సామాగ్రిని పంపిణీ చేశారు.

## కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే సహించేది లేదు



**హుజూర్ నగర్ రూరల్ ,డిసెంబర్ 10 , ప్రభాతవార్త :**

మండలంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే వారిపై చర్యలు తీసుకొనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చక్కెర వీరారెడ్డి హెచ్చరించారు. బుధవారం గోపాలపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. పార్టీ లో ఉంటూ పార్టీ ప్రతిష్ట కు బంగం కల్గిస్తున్న గ్రామానికి చెందిన నందిగామ శ్రీను ,కాల్వ వీరేశ్వరరావు, కాల్వ ఉపేందర్ రావు, యెలిశెట్టి బ్రహ్మం, కాల్వ రాంబాబు , కాల్వ రాజేష్ లను సస్పెండ్ చేసినట్లు తెలిపారు . గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో అన్ని వార్డు మెంబర్ లతో పాటు సర్పంచ్ అభ్యర్థులను కూడా భారీ మెజారిటీ తో గెలిపించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేయాలని పిలిపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చీకూరి అంజయ్య, శాసనాల నాగ సైదయ్య, యంగళ్ రెడ్డి రాంచంద్రారెడ్డి, బెల్లంకొండ గురవయ్య,కాల్వ రంగయ్య,కాల్వ పెద్ద వెంకటేశ్వరావు, షేక్ బందేల్లి, మాసంపల్లి సైదులు, చీకూరి మల్లిఖార్జున్,వెలిశెట్టి ఆంజనేయులు, చీకూరి రామయ్య,యర్రబోలు అనిల్, చీకురి గోవింద రావు, నందిగామ సుందరయ్య, రెమిడాల నర్సింహారావు, షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థినికి రూ 5 వేల ఆర్థిక సాయం



**హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 10, ప్రభాతవార్త:**

విద్యార్థుల చదువులకు ఆర్థిక సమస్యలు ఆటంకంగా మార కూడదని అంబేద్కర్ అసోసియే షన్ అధ్యక్షుడు కోలపూడి యో హాన్ అన్నారు. బుధవారం తిలక్ నగర్ లో బీటెక్ సెకండియర్ చదువుతున్న విద్యార్థిని చదువు కోసం s రూ 5 వేల ఆర్థిక సహాయం ఆమె మాతృమూర్తి కుడి తొట్టి కమలకు అందజేసి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదువులో రాణించి ఉన్నత స్థానానికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు కోలపూడి దయాకర్, పాస్టర్ సర్జన్, అంగన్వాడీ టీచర్ రేణుక, కుడితొట్టి ఇర్మియా,యేసురత్నం, కొలపూడి రాజశేఖర్, ఇమ్మాని యేల్, దగ్గుపాటి సతీష్, సాగర్ కాంతయ్య జాన్ వెస్లీ, సుధీర్ ఇజ్రాయిల్, వినోద శిరోమణి, మాణిక్యమ్మ, శ్రీలత పాల్గొన్నారు

## పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల నియమావళి పాటించాలి

**హుజూర్ నగర్ రూరల్ , డిసెంబర్ 10 , ప్రభాతవార్త :**

గ్రామ పంచాయితీ ఎన్నికల్లో పోటీలో ఉన్న సర్పంచ్ ,వార్డు మెంబర్ అభ్యర్థులుఎన్నికలనియమావళిని ఖచ్చితంగా పాటించాలని ఆర్డీవో శ్రీనివాసు లు అన్నారు. బుధవారం పరిషత్ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ ,వార్డు మెంబర్స్ ఎన్నికల ఖర్చుల నిర్వహణ అవగాహన సదస్సులో మాట్లాడుతూ అభ్యర్థులు తమ రోజు వారీ ఖర్చులను ప్రోఫార్మా 2 ,3 లలో నమోదు చేయాలని సూచించారు. 5 వేల ఓటర్లు పై బడిన వేపల సింగారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి కి రూ 2.5లక్షలు , వార్డు మెంబర్ అభ్యర్థి రూ 50 వేలు ,మిగిలిన గ్రామ పంచాయితీల్లో రూ 1.50 లక్షలు , వార్డు మెంబర్ అభ్యర్థి రూ 30 వేలు మాత్రమే ఖర్చు చేయాలని సూచించారు . అంతకు మించి ఖర్చు చేస్తే అనర్హతకు గురవుతారని చెప్పారు. ఎన్నికల లావాదేవిల కోసం కొత్త బ్యాంకు అకౌంట్ ఓపెన్ చేయాలని సూచించారు . ఎన్నికలు ముగిసిన 45 రోజుల లోపు పోటీ లో ఉన్న సర్పంచ్ , వార్డు మెంబర్ అభ్యర్థులు ఖర్చుల వివరాలు ఎంపీడివో కార్యాలయంలో సమర్పించి రశీదు తీసుకోవాలని పేర్కొన్నారు. ఖర్చుల వివరాలు అందించని అభ్యర్థులు మూడేళ్ళ పాటు స్థానిక ఎన్నికల్లో పాల్గొనటానికి అనర్హులుగా ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు ఎన్నికల ప్రచార వాహనాలకు, సమావేశాలకు ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. ఎన్నికల నియమావళి పాటించకపోతే గెలిచిన అనర్హత వేటు పడుతుందన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు అంబేద్కర్ , జిల్లా ఎన్నికల మాస్టర్ ట్రైనర్ చందా శ్రీనివాస్ , ఎంపీడీవో దేవిరెడ్డి సుమంత్ రెడ్డి ,డిప్యూటీ తాసిల్దార్ నాగేందర్ ,మండల ట్రైనర్ రామిశెట్టి శ్రీనివాస్, సూపరిండెంట్ జోగు శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

## వెంకట్రామపురం గ్రామసర్పంచ్ రామిరెడ్డి ఏకగ్రీవం

**మేళ్ళచెరువు డిసెంబర్10ప్రభాతవార్త:**

మండలంలోని వెంకట్రామాపురం గ్రామ సర్పంచ్గా బేతా రామిరెడ్డి, ఉపసర్పంచ్గా షేక్ కరీంసాహేబ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వార్డుసభ్యులుగా 1వ వార్డు చిన్నపంగు సురేశ్, 2 చింతకుంట్ల లక్ష్మారెడ్డి, 3 బేతా వెంకటరెడ్డి, 4 షేక్ నాగుల్మీరా, 5 షేక్ జోరోబీ, 6 షేక్ ఖాసిందీ, 7 షేక్ కరీంసాహేబ్, 8 కలసాని కళావతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామములో ఐకమత్యముగా సర్పంచ్, ఉపసర్పంచ్, అన్ని వార్డులకు ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంధర్భముగా గ్రామప్రజలంతా, గ్రామపెద్దలు, గ్రామకార్యదర్శి, మండల అధికారులు, ఎన్నికల అధికారులు హర్షం వ్యక్తంచేసి అభినందించినారు.

## వైభవంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు

**మేళ్ళచెరువుడిసెంబర్10 ప్రభాతవార్త:**

స్థానిక శ్రీగోధా, భూనీల సమేత శ్రీవెంకటేశ్వరస్వామి శ్రీనగర్ కాలనీలో గల శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణవెంకటేశ్వరస్వామి, ప్రియానగరాకాలనీలో గల శ్రీకోదండరామస్వామి ఆలయాలలో బుధవారం సంధర్భముగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, విశేష అర్చనలు, ఆరాధనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుధర్శనం ప్రసాదా చార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నళ్ళన్చక్రవర్తుల వెంకటప్రసాదా చార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, స్వర్ణయాజ్ వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవనకుమారాచార్యులు మరియు అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

**హుజుర్ నగర్ క్రైమ్, డిసెంబర్09, ప్రభాతవార్త:**



వివాహిత ఉరి వేసుకుని ఆత్మహత్య పాల్పడిన ఘటన సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామం లోని నందిగామ సైదులు గ్రామానికే చెందిన స్వప్న ను 2007 లో కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. సైదులు లారీ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. స్వప్న హుజుర్ నగర్ లోని ఓ బేకరిలో వర్కర్ గా పనిచేస్తుంది. ఈక్రమంలో సోమవారం షాపుకు వెళ్లకుండా ఇంటి వద్దనే ఉంది. సుమారు 11 గంటల సమయంలో ఆమె కొడుకు బయట ఆడుకుని ఇంటికి వచ్చే సరికి స్వప్న ఫ్యాను కు ఉరివేసుకుని వేలాడుతుంది. ఇది గమనించిన కుమారుడు గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల ఇండ్లవారు అక్కడకు చేరుకుని స్వప్న ను క్రిందకు దించారు. ఆమె అప్పటికే చనిపోయి ఉండటంతో భర్త సైదులు కు సమాచార మిచ్చారు. ఇంటికి వచ్చిన భర్త స్వప్న మృతదేహాన్ని పరిశీలించి ఆమె మృతి పై అనుమానం వెళ్లబుచ్చుతూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసి మృతదేహాన్ని శవ పరీక్షలు నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ బండి మోహన్ బాబు తెలిపారు .

## హన్మయ్యగూడెం ఉపసర్పంచ్ గా ఒంటెద్దు

**పాలకవీడు,నవంబర్,10, ప్రభాతవార్త**

పాలకవీడు మండలంలోని హన్మయ్య గూడెం పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవం అయ్యింది దాని సందర్భంగా పాలక వర్గం ఏకగ్రీవంగా



ఎన్నికవడంతో బుధవారం ఎన్నికల అధికారులు సర్పంచ్ అభ్యర్థి బానోత్ మంగమ్మ సోమ్లా నాయక్, వార్డ్ మెంబర్ అభ్యర్థులకు ఎంపికైనట్లు నియామక పత్రాలు అందజేశారు. అనంతరం ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియ చేపట్ట గా ఒంటెద్దు సైదిరెడ్డి ఉపసర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులుపరశురాములు, సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి సందీప్ రెడ్డి, వార్డ్ మెంబర్ లు మల్గిరెడ్డిగోవర్ధన్ రెడ్డి, గంధం ప్రకాష్, బుడిగే మంగయ్య, ఇంద్రపల్లి నాగమణి, మాలోత్ సుశీల, భూక్యా లక్ష్మీ, మల్గిరెడ్డి జ్యోతి లు పాల్గొన్నారు.




## కేటాయించిన గుర్తులు...... ప్రచారంలో అభ్యర్థులు మూడు ఏకగ్రీవ పంచాయతీలు కాంగ్రెస్ కైవసం

**నేరేడుచర్ల డిసెంబర్ 10 ప్రభాతవార్త**

మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా నేరడుచర్ల మండలంలో సర్పంచ్, వార్డ్ అభ్యర్థులకు అధికారులు గుర్తులు కేటాయించడంతో గ్రామాలలో ప్రచారంలో నిమగ్నమయ్యారు, మండలంలో 19 గ్రామ పంచాయతీల మూడు పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి, బూర్గుల తండా, పత్తేపురం ,పులగం బండ తండా పంచాయతీలు ఏకగ్రీవంగా కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది, మిగిలిన 16 గ్రామపంచాయతీలో 14 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ప్రకటించింది, 13 గ్రామపంచాయతీలకు బి ఆర్ఎస్ మద్దతు ప్రకటించింది, బోడలు దిన్న, కందుల వారి గూడెం పంచాయితీలలో ఇరువురు అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులె కావడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మధ్యే పోటీ నెలకొంది, ఈ గ్రామాల లోకాంగ్రెస్ పార్టీ అధికారికంగా తమ అభ్యర్థులను ప్రకటించలేదు, 8 పంచాయతీలలో ద్విముఖ పోటీ, 3 పంచాయతీలలో త్రిముక పోటీ, 3 పంచాయతీలలో చిత్రముఖ పోటీ, 2 పంచాయతీల్లో పంచముఖ పోటీ నెలకొంది, నిన్న మొన్నటి వరకు నామినేషన్లు వేసిన వారిలో మద్దతు కోసం ఉపసంహరించే విధంగా ప్రయత్నించారు, నామినేషన్ ల ఉపసంహరణ అనంతరం అధికారులు గుర్తులు కేటాయించడంతో అభ్యర్థులు ఆయా గ్రామాల్లో గెలుపు కోసం ప్రచారంలో నిమగ్నమయ్యారు

## వేగవంతంగా చెరువు కట్ట మరమ్మతు పనులు

**నేరేడుచర్ల డిసెంబర్ 10 ప్రభాతవార్త**



చెరువుల పునరుద్ధరణ పనులలో భాగంగా నేరేడుచర్ల మున్సిపల్ పరిధిలో పాత నేరేడు చర్లలో నిఊర చెరువు , నర్సయ్యగూడెం లోని సొసైటీ కుంట పునరుద్ధరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో3.14 కోట్లప్రభుత్వ నిధులతో పాత నేరేడుచర్ల ఊర చెరువు పనులు, మున్సిపల్ నిధులతో నరసయ్య గూడెం లోని కుంట వ్యవసాయ పొలాలకు వెళ్లే కట్ట మార్గం చెట్లతో నిండి ఉండడంతో జెసిబి సహాయంతో చెట్ల తొలగింపులతో పాటు రహదారి పనులు చురుకుగా సాగుతున్నాయి బుధవారం నర్సయ్య గూడెంలో జరుగుతున్న పనులను మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, మత్స్య సహకార సంఘం చైర్మన్ పేరబోయిన వీరయ్యలు పర్యవేక్షించారు.

## మండలంలో 13 సర్పంచ్ స్థానాలకు 35 మంది పోటి

**మేళ్ళచెరువు డిసెంబర్10 ప్రభాతవా ర్త**

మండలంలోని16గ్రామపంచాయితీలలో 3గ్రామపంచాయితీలు ఏకగ్రీవమయ్యాయి. 13గ్రామ పంచాయితీలలో 35మంది సర్పంచ్ అభ్యర్థులు బుధవారం ఉత్సాహభరితంగా ప్రచారకార్యక్రమాల ను ప్రారంభించారు. మండలంలో 152వార్డులుండగా 29 స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. 123వార్డు స్థానాలకు 269మంది అభ్యర్థులు హోరాహోరీగా ప్రచారకార్యక్రమాలను ప్రారంభించారు. మేళ్ళచెర్వు గ్రామపంచాయితీ సర్పంచ్ అభ్యర్థులుగా బచ్చు పద్మావతిశ్రీనివాసరెడ్డి, శాగంరెడ్డి పద్మగోవిందరెడ్డి రంగంలో ఉన్నారు. యర్రగట్టుతండ గ్రామపంచాయితీ సర్పంచ్ స్థానానిక్ అజ్మీర వసంత, బాణోతు సైదా, భూక్యా నాగలక్ష్మి, సోమిరెడ్డి వీరారెడ్డి పోటీలో ఉన్నారు. వేపులమధారం కుక్కల కనకయ్య, గుండవంగు శ్రీను, వెల్లటూరు దాను అరుణసైదులు, కాటేబోయిన భవానీ సత్యనారాయణ, హేమ్లాతండ భూక్యా ఆరుణరమేశ్, భూక్యా రాజమ్మ జయరామ్, జగ్గుతండ లావూడ్యా పార్వతీనాగేశ్వరరావు, బాణోతు మంజులసుధాకర్, కప్పలకుంటతండ భూక్యా శ్రీనివాసనాయక్, గుగులోతు బాలు, లావూరి వెంకన్న, భూక్యా గాంధీ, దుబ్బతండా బాణోతు సైదా, లావూరి బాలాజీ, నల్లబండగూడెం తోడేటి గోపికృష్ణ, అన్నెం మధు, రేవూరు జువ్వేనబోయిన అచ్యుతరావు, జువ్వేనబోయిన గురవయ్య, తుక్కిశెట్టి వెంకటేశ్వర్లు, బొమ్మకంటి బ్రహ్మయ్య, మీగడ సీతయ్య, యరకలపుడి దుర్గమ్మ, రామాపురం చాట్ల జ్యోతి, ఉలవలపూడి రమాదేవి, కొత్తపల్లి నాగుల్మీరా, యతిరాజాపురంతండ భూక్యా స్వామి, గుగులోతు నర్సమ్మ చిరంజీవి, రామాంజనేయతండ లకావత్ సైదమ్మ, భూక్యా రవిచంద్ర సర్పంచ్ స్థానానికి పోటీలో ఉండి హోరాహోరీగా ప్రచారాలను ప్రారంభించారు.

# పోలింగ్, కౌంటింగ్ పారదర్శకంగా చేపట్టాలి : అడిషనల్ డీసీపి

గ్రామాలకు తరలిన పోలింగ్ సామాగ్రి, సిబ్బంది...



.. రాజాపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త : పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించి కౌంటింగ్ చేపట్టాలని అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ కోరారు. బుధవారం రాజాపేట మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో పోలింగ్ సామాగ్రి పంపిణీ గ్రామాలకు సిబ్బంది తరలింపు కార్యక్రమాన్ని చేపడుతున్న సందర్భంగా ఆయన పర్యవేక్షించి మాట్లాడారు. యాదగిరిగుట్ట రూరల్ సీఐ మాదాసు శంకర్ గౌడ్ అర్జున్ రెడ్డి స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రకాష్ లు పాల్గొన్నారు.రాజాపేట మండలంలో ఈనెల 11వ తేదీ గురువారం జరగనున్న సర్పంచి వార్డు సభ్యుల పోలింగ్ కౌంటింగ్ సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేశారు. మండల అభివృద్ధి అధికారి నాగవేణి కె, మండల విద్యాధికారి చందా రమేష్, మండల పంచాయత్ అధికారి ఆవుల కిషన్, మండల పర్యవేక్షకులు ఇన్నారెడ్డి లకు ఎన్నికల గురించి తగు సూచనలు చేసి ఎన్నికలు సజావుగా జరగాలని ఆదేశించారు. మండలానికి కేటాయించబడిన జోనల్ అధికారులు బస్సులు వివరములు రోడ్డు వివరములు పోలింగ్ స్టాఫ్ పిఒ, ఒపిఒ, స్టేజ్ టు అధికారుల వివరములు ఈ సందర్భంగా విలేకరులకు తెలిపారు. రాజాపేట మండలంలో మొత్తం 16 రూట్లలో 16 బస్సులను ఏర్పాటు చేసినట్లు నాలుగు జోన్లుగా విభజించి 230 పిఒలు 230 ఒపిఒ లను 25 స్టేజ్ టు ఆఫీసర్లను నియమించినట్లు ఎంపీడీవో చెప్పారు. మండలంలోని 21 గ్రామపంచాయతీలో సర్పంచి వార్డు సభ్యుల ఎన్నికలు జరుగుతాయని వివరించారు. సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక పోలీసు బలగాలు ఉంటాయని సిఐ మాదాసు శంకర్ గౌడ్ చెప్పారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ భోజనానంతరం కౌంటింగ్ ప్రక్రియ ఉంటుందని తెలిపారు.

## పర్యావరణహిత గ్రీన్ మోడల్ పోలింగ్ కేంద్రాలు సిద్ధం



ఆలేరు, డిసెంబర్ 10,ప్రభాతవా

యాద్రాద్రి భువనగిరి జిల్లా గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా రేపు జరగనున్న మొదటి విడత పోలింగ్ కోసం ఆలేరు, ఆత్మకూరు, బొమ్మలరామారం, రాజాపేట, తుర్కపల్లి, యాదగిరిగుట్ట మండలాల్లో గ్రీన్ మోడల్ పోలింగ్ కేంద్రాలను అధికారులు ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని ఎంపీడీఓ సత్య ఆంజనేయ ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతి మండలంలో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి



పర్యావరణహితంగా పోలింగ్ కేంద్రాలు తీర్చిదిద్దారు. అందులో భాగంగా ఆలేరు మండలం శారాజీపేట, ఆత్మకూరు మండలం సర్వేపల్లి, బొమ్మలరామారం మండలం పక్కీరుగూడెం, రాజాపేట మండలం నర్సాపూర్, యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామాల్లో గ్రీన్ మోడల్ పోలింగ్ కేంద్రాలు సిద్ధమయ్యాయి.ఈ ప్రత్యేక కేంద్రాల్లో ప్లాస్టిక్ రహిత వస్తువుల వినియోగం, ప్రవేశ ద్వారాల వద్ద పూలతో అలంకరణ, బూత్ వరకు పచ్చని మొక్కలతో మార్గదర్శనం, కొబ్బరి మట్టలు మరియు సహజ పదార్థాలతో అలంకరణ వంటి చర్యలు చేపట్టారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం వీల్‌చైర్ సదుపాయం, చిన్న పిల్లలతో వచ్చే మహిళల కోసం ప్రత్యేక కుర్చీలు ఏర్పాటు చేశారు. అలాగే సిబ్బంది లంచ్ సమయంలో ప్లాస్టిక్ ప్లేట్లు ఉపయోగించకుండా అరటి ఆకులు లేదా ఎండు విస్తరాకులు వినియోగించాలని సూచనలు జారీ చేశారు.గ్రీన్ మోడల్ పోలింగ్ కేంద్రాల అమలులో భాగంగా ఆలేరు మండలం శారాజీపేట పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను సమీక్షించిన ఆయన, ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమయ్యేలా అన్ని చర్యలు పూర్తికావాలని అధికారులకు ఆదేశించారు. ఉదయం ఓటు వేయడానికి వచ్చే ఓటర్లకు పూల మొక్కలతో స్వాగతం పలకాలని కూడా సూచించారు.ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సమస్త సౌకర్యాలు కల్పించామని, పర్యావరణహిత పద్ధతుల్లో పోలింగ్ నిర్వహించడం ఈసారి ఎన్నికల ప్రత్యేకతగా నిలుస్తోందని తెలిపారు.

## బీజేపీ నుండి పసుమర్తి సతీష్ సస్పెన్షన్

ఖమ్మం, ప్రభాతవార్త డిసెంబర్ 10.

భారతీయ జనతా పార్టీ ఖమ్మం 1వ టౌన్ కమిటీ పరిధిలో పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించిన కారణంగా పసుమర్తి సతీష్‌పై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు ఆయన ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేస్తున్నట్లు బీజేపీ ఖమ్మం 1వ టౌన్ కమిటీ బుధవారం ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది

## పోటీ చేసే సర్పంచ్ లు వార్డ్ ల అభ్యర్థులకు అవగాహన సదస్సు



మోటకొండూర్, డిసెంబర్ 10 ప్రభాతవా

మోటకొండూర్ మండల కేంద్రంలోని మహా లక్ష్మి ఫంక్షన్ హాల్ లో రెండవ సాధారణ ఎన్నికలు 2025లో భాగంగా మండలంలో 20 గ్రామపంచాయతీ లలో ఎన్నికలలో పోటీ చేయు సర్పంచ్, వార్డు మెంబర్ల అభ్యర్థులకు బుధవారం అవగాహన సదస్సు ను నిర్వహించా రు.ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, ఎం పి డి వో ఇందిరా ఎలక్షన్ పోటీ చేసే అభ్యర్థులకు మార్గ నిర్దేశం చేశారు.పోటీల్లో చేసే ఖర్చుల వివరాల పై క్లుప్తంగా వివరించారు.అభ్యర్థులు పెట్టవలసిన ఖర్చు విషయాలు తదితర విషయాల పై అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ శ్రవణ్ కుమార్, ఉమా శేఖర్, స్టేజ్ టు అధికారులు , పోటీ చేసే సర్పంచ్ అభ్యర్థులు, వార్డ్ అభ్యర్థులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలసంఘం ఆదేశాలకు అనుగుణంగా పోలింగ్-కౌంటింగ్ జరగాలి

**- ఎన్నికల పరిశీలకులు రవికిరణ్, కలెక్టర్ రిజ్వాన్‌బాషా**

జనగామ టౌన్, డిసెంబరు 10 ప్రభాతవార్త : రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా పోలింగ్, కౌంటింగ్



జరగాలని ఎన్నికల పరిశీలకులు రవికిరణ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. నేడు (గురువారం) జరగనున్న మొదటి విడత పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియపై సంబంధిత మండల ఎంపీడీఓలు, తహసిల్దార్లు, ఆర్వోలు, జోనల్ అధికారులతో ఎన్నికల పరిశీలకులు రవికిరణ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా బుధవారం గూగుల్ మీటింగ్ ద్వారా దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీడీఓ, తహసిల్దార్, ఆర్వోలు, జోనల్ ఆఫీసర్లు సమన్వయంగా పనిచేసి పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలని, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతీ అంశం కీలకమని, జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. గెలిచిన అభ్యర్థులను ప్రకటించడంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని, ఎన్నికల సంఘం ఆదేశాలను తూ.చ. తప్పకుండా పాటించాలన్నారు.

## యాదగిరి గుట్ట వార్త

### విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పెంకుటిల్లు దగ్ధం.



ఆలేరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త:

ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని బహదూర్‌పేట గ్రామంలో బుధవారం తెల్లవారుజామున పెంకుటిల్లు పూర్తిగా దగ్ధమైన ఘటన చోటుచేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం సంగి నాగమణి కుమారుడు సంఘీ శివ మంగళవారం రాత్రి ఒంటరిగా ఇంటిలో నిద్రిస్తున్నారు. అర్ధరాత్రి తర్వాత విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంటికి మంటలు అంటుకోవడంతో ఇంటి అంతా ఒక్కసారిగా పొగలు వ్యాపించాయి.ఊపిరి ఆడక నిద్రలేచిన శివ ప్రాణభయంతో బయటికి పరిగెత్తి సహాయం కోసం కేకలు వేశాడు. అతని అరుపులు విన్న స్థానికులు వెంటనే పోలీసులకు, ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే యాదగిరిగుట్ట ఫైర్ స్టేషన్‌కు చెందిన ఫైర్‌మెన్ ఎండీ హమీద్ నేతృత్వంలోని సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అనంతరం విద్యుత్ శాఖ సిబ్బంది గ్రామానికి విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. ఫైర్ సిబ్బంది వేగవంతమైన చర్యలతో చుట్టుపక్కల ఉన్న ఇళ్లకు పెద్ద ప్రమాదం తప్పింది. అయితే ఈ ప్రమాదంలో నాగమణి కుటుంబానికి చెందిన పాఠ్యపుస్తకాలు, సర్టిఫికెట్లు, బట్టలు, వంట పాత్రలు సహా గృహోపకరణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. చిన్న పెంకుటిల్లు పూర్తిగా నాశనం కావడంతో కుటుంబ సభ్యులు నిరాశ్రయులై కన్నీరు మున్నీరు గా విలపిస్తున్నారు.

బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆర్థిక సహాయం అందించాలని ఆలేరు మాజీ మున్సిపాలిటీ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ ఉప సర్పంచ్ వట్టిపల్లి మొగిలి మల్లయ్య, బీజేపీ జిల్లా నాయకుడు జంపాల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు సంగి మైసయ్య, కుండె సంపత్ లు ప్రభుత్వాన్ని కోరారు.

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



ఆలేరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త:

ఆలేరు మున్సిపల్ 6 వ వార్డు బహదూర్ పేట లో సంగి ఎల్లయ్య ఇల్లు ప్రమాదవశాత్తు దగ్ధమైన విషయం తెలుసుకున్న ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చిన ఆయన వారికి తక్షణ ఆర్థిక సహాయంగా పది వేలు రూపాయల నగదు అందజేశారు. అదనంగా బీర్ల ఫౌండేషన్ తరపున 50 కిలోల బియ్యం కూడా అందించడం జరిగింది.ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ తోడు ఉంటుందనీ, ప్రభుత్వం సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఐలయ్య హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎం ఎ ఏజాస్, బహదూర్‌పేట వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, అంగిడి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ కూళ్ల నర్సింహులు, వట్టిపల్లి సి ద్దిమల్లయ్య, కూళ్ల బిక్షపతి, వట్టిపల్లి సిద్దిరాజు, పల్లె శ్రీనివాస్, వట్టిపల్లి లక్ష్మణ్, సంగి మైసయ్య, కమ్మపల్లి శివకుమార్, కాసుల భాస్కర్, పర్వ నరేష్, శ్రీను, తిరుపతి,పవన్, జహంగీర్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

# పోలింగ్ ఏర్పాటు పూర్తి

**తిరుమలగిరి డిసెంబర్ 10 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలంలోని 13 గ్రామ పంచాయతీలలో నేడు జరిగే ఎన్నికలలో బండ్ల పెల్లిలో పురుషులు 435 మహిళలు 449 చింతలకుంట తండలో పురుషులు 153 మహిళలు 140 గుండెపురిలో పురుషులు 579 మహిళలు 568 జలాల్పురంలో పురుషులు 678 మహిళలు 659 కన్నా రెడ్డి కుంట తండాలో పురుషులు 306 మహిళలు 300 కోట్యా నాయక్ తండ పురుషులు 2016 మహిళలు 205 మామిడాల లో పురుషులు 600 మహిళలు 618 మరికొంత తండాలో పురుషులు 441 మహిళలు 44 వండిచింత తండాలో మొండి చింత తండలో పురుషులు 119 మహిళలు 16 రాఘవపురంలో పురుషులు 269 మహిళలు 268 తాటిపాములలో పురుషులు 1510 మహిళలు 1486 తొండలో పురుషులు 1647 మహిళలు 1640 జలాల్పురంలో పురుషులు 1058 మహిళలు 1085



మండలంలోని మొత్తం పురుషులు 8011 మహిళలు 7968 మొత్తం 15,979 మంది ఓటర్లు నేడు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు మొత్తం 13 గ్రామ పంచాయతీలలో 108 వార్డులు నేడు ఎన్నికలు జరుగుతున్నాయి ఈ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు ఎన్నికల అధికారులు ఎంపీడీవో లాజర్ ఆధ్వర్యంలో పూర్తి చేశారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారిచే భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఎన్నికల సామాగ్రి కేంద్రాన్ని పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు.




**తిరుమలగిరి డిసెంబర్ 10 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలంలోని గ్రామపంచాయతీ ఎన్నికల పంపిణీ కేంద్రమును రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు రవి నాయక్ ఐఏఎస్ పరిశీలించి ఏర్పాట్లను పర్యవేక్షి ంచి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల విధులలో అప్రమత్తంగా ఉంటూ సజావుగా నిర్వహించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లాజర్ తహసిల్దార్ హరిప్రసాద్ , జోనల్ అధికారులు శాంతయ్య , అశోక్ , మహేష్ , మాస్టర్ ట్రైనర్లు కె. అశోక్ రెడ్డి , పి.సైదులు , కె. సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తా

**తిరుమలగిరి, డిసెంబర్ 10 ప్రభాతవార్త**

తాటిపాము గ్రాప్రజలు నన్ను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని తాటిపాముల గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నర్పంచ్ అభ్యర్థి బోయపల్లి కిష్టయ్య ( కిషన్) అన్నారు. బుధవారం నాడు ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా అభ్యర్థి కిషన్ మాట్లాడుతూ తాటిపాముల గ్రామంలో ఇప్పటికే గల్లి గల్లికి సిసి రోడ్ల నిర్మాణం చేసామన్నారు. వస్తాకొండూర్ వెళ్లే దారిలో వాగుపై బ్రిడ్జి మంజూరు అయిందని త్వరలో నిర్మాణం పనులు జరుగుతాయని ఆయన అన్నారు ఇప్పటికే చెక్‌డాం కోసం పనులు జరుగుతున్నాయని ఈ మధ్యకాలంలో వర్షానికి ఆ పనులకు కొంచెం అంతరాయం ఏర్పడిందని త్వరలోనే ఆ చెక్ డాంపరులు పూర్తవుతాయని ఆయన అన్నారు జానకిపురం వెళ్లే దారి సిసి రోడ్డుడ్రైనేజీ నిర్మాణం పనులు ప్రారంభం చేసి, దేవాదుకాలువల ద్వారా చెరు వులోకి నీళ్ల మంత్రి తెప్పిస్తాం అని అన్నారు . విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతేరైతులకు వెంటనే ఇప్పిస్తాం అని అన్నారు.



గ్రాప్రజలు నన్ను సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధిచేసి చూపిస్తానని అన్నారు. ప్రజలు సర్పంచ్ గా మీరు జరిగే ఎలక్షన్లలో ఫుట్ బాల్ గుర్తుపై ఓటు వేసి అధ్యిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తాటిపాముల గ్రామ ప్రజలు ఆశీర్వదించి నేడు జరిగే పోలింగ్లో ఫుట్ బాల్ గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి సర్పంచ్ గెలిపించాలని ఆయన కోరారు.

# సాయన్నను ఆదర్శంగా తీసుకోవాలి



**మిర్యాలగూడ, డిసెంబర్ 10 ప్రభాతవార్త**

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన పండుగ సాయన్నను ముదిరాజ్ యువత ఆదర్శంగా తీసుకోవాలని బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ అన్నారు. సాయన్న వర్ధంతి పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. నిజాం కి వ్యతిరేకంగా ఒక దళాన్ని ఏర్పాటు చేసి భూములు పంచిన మహనీయుడు అన్నారు. సాయన్న జయంతి వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. ట్యాంక్ బండ్ పై సాయన్న విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ యువజన నాయకులు బంటు సైదులు, భాషం, శ్రీనివాస్, రవితేజ, గణేష్, శివ, వంశీ, హరి, శంకర్, ముని, శివతేజ, రవీందర్ వినయ్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్..**

**నూతనకల్.. డిసెంబర్ 10 ప్రభాతవార్త..**

.గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల సిబ్బంది నిబంధన మేరకు విధులు నిర్వహించాలని ఎలాంటి ప్రలోభాలకు గురైనా, విధి నిర్వహణ పట్ల నిరక్ష ్యం వహించిన కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని ఐ ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం స్టేజ్ 2 ఆఫీసర్లతో పాటు పోలింగ్ నిర్వహణ సిబ్బందికి అవగాహన కల్పించి వారికి కేటాయించిన గ్రామాలలో ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. సిబ్బందికి కేటాయించినటువంటి పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల నియమావళి ప్రకారము ఎన్నికల సమయము పూర్తయ్యే వరకు అప్రమత్తతతో విధులు నిర్వహించాలని, ఎలాంటి



ఇబ్బందులకు గురైన ఎన్నికల ప్రత్యేక అధికారులకు సమాచారం అందించాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశామని, సిసి కెమెరాలతో పాటు ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల విధులకు గైర్హాజరైన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, మండల విద్యాధికారి రాములు నాయక్

# ఎన్నికల బందోబస్తు విధులలో సిబ్బంది అప్రమత్తంగా, క్రమశిక్షణతో వ్యవహరించాలి

**సూర్యాపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త:**

జిల్లాలో జరగనున్న మొదటి దశ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ సూర్యాపేట మండల పరిధి ఎన్నికల్లో విధులు నిర్వర్తించనున్న సిబ్బందికి పట్టణంలోని సూర్యాపేట పంక్షన్ హాల్ నందు విధులు నిర్వహణపై సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలను కాపాడడంలో పోలీస్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని ఎస్పీ తెలిపినారు. బందోబస్తు విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరూ ఎలాంటి నిరక్ష ్యం వహించకుండా, పూర్తి అంకితభావం, క్రమశిక్షణతో తమ బాధ్యతలను నిర్వహించాలని ఎస్పీ స్పష్టం చేశారు. విధులు పూర్తయ్యే వరకు కేటాయించిన విధులు, ప్రాంతాలు వదలవద్దు అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను క్రమపద్ధతిలో ఉంచాలి, అనుమతిలేని వ్యక్తులను ఓటరు కానీ వారిని పరిసరాల్లో రానివ్వోద్దు, 100 మీటర్ల పరిధిలో ఆంక్షలు పటిష్టంగా అమలు చేయాలి అన్నారు. ఓటర్లు సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తులు ఏమనా వెంట తెస్తున్నారా అనేదానిపై నిఘా ఉంచాలి అన్నారు. ప్రతి పోలీస్



అధికారి, సిబ్బంది ఎన్నికల కోడ్ (ఎంసీసీ) నియమాలను ఖచ్చితంగా పాటిస్తూ, ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు లేదా ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వాటిని వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, వ్యక్తిగతంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని ఎస్పీ సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల భద్రత అనేది ఒక సమష్టి బాధ్యత అని, దీనిని విజయవంతం చేయడంలో సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఎస్పీ కోరారు.

# గ్రామాభివృద్ధికి ప్రత్యేక విజన్ తో పని చేస్తా

**అభ్యర్థిమనోహర్ రెడ్డి**

**మిర్యాలగూడ, డిసెంబర్ 10 ప్రభాతవార్త:.**

గ్రామాభివృద్దే లక్ష ్యంగా అందరి సహకారంతో ప్రత్యేక విజన్ తో పనిచేస్తానని ఊట్లపల్లి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి మన్నెం మనోహర్ రెడ్డి అన్నారు. ఈనెల 14న నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల రెండో విడత ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం మిర్యాలగూడ మండల ఊట్లపల్లి గ్రామంలో తాజా మాజీ కౌన్సిలర్లు దేశి రెడ్డి శేఖర్ రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, 25 వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కత్తెర గుర్తుకి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు నీరాజనాలు పట్టి హర్షతి రేఖాలతో బ్రహ్మరథం పట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ



ఎమ్మెల్యే బిఎల్ఆర్ సహకారంతో గ్రామంలో మౌలిక వసతులు కల్పనతో పాటు పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు చేరువయ్యేలా చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు గౌస్, మన్నెం శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్, సైదులు మురళి, అంజిరెడ్డి భగవాన్ తదితరులున్నారు.

# పోలింగ్ కేంద్రాల భద్రతా పరిశీలనలో జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 10 (ప్రభాత వార్త)**

జరగనున్న అర్వపల్లి మండలం గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి విడతకు ముందు, తిమ్మాపురం, అడివేముల, కుంచమర్తి, జాజిరెడ్డిగూడెం గ్రామాల పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ అధికారుల సమక్షంలో పరిశీలించారు.పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, భద్రతా చర్యలు, విధుల నిర్వహణ పద్ధతులను సరిచూసి, సిబ్బందికి అవసరమైన సూచనలు, సలహాలను అందించారు. ఎన్నికల సామాగ్రి, ఓటర్ల సౌకర్యాలు పటిష్టంగా



ఉండేలా ఏర్పాట్లు చేయాలని, ఆంక్షలను కఠినంగా అమలు చేయాలని స్పష్టంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాగారం సీఐ నాగేశ్వర్ రావు, అర్వపల్లి ఎస్ ఐ ఈట సైదులు ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.





# నేడు మార్కెట్కు సెలవు

**తిరుమలగిరి డిసెంబర్ 10 ప్రభాతవార్త**

సమస్త రైతు సోదరులకు వ్యాపారస్తులకు గుమస్తాలకు దడువాయిలకు మరియు కార్మికులకు తెలియజేయు విషయం గ్రామ పంచాయతీ ఎన్నికలు సందర్భంగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు నేడు సెలవు ప్రకటించడం జరిగింది. మార్కెట్ యార్డుకు సెలవు కావున మార్కెట్ యార్డ్ గేటు తీయబడదు. ఇట్టి సెలవు రోజున రైతు సోదరులు మార్కెట్ యార్డుకు ఎలాంటి సరుకులు తీసుకురాకుండా చూసుకునే బాధ్యత ప్రతి కమిషన్ దారుని పైన ఉన్నది. ఒకవేళ సరుకులు తెచ్చినచో అట్టి రైతుకు మరియు సరుకులకు ఆ యొక్క కమిషన్ దారుడే బాధ్యత వహించవలసి ఉంటుంది కావున గమనించగలరు. మార్కెట్ కార్యదర్శి సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# చౌటుప్పల్ మండలంలో ... మూడు సర్పంచ్ స్థానాలు, 21 వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవం

**23 సర్పంచ్ స్థానాలకు, 215 వార్డు మెంబర్స్ స్థానాలకు 17న ఎన్నికలు**

**చౌటుప్పల్, డిసెంబర్ 10 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మండలంలో మూడో విడత ఈనెల 17వ తేదీన జరిగే గ్రామ పంచాయతీల ఎన్నికల కోసం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం మూడు గ్రామాల సర్పంచ్ స్థానాలు, 21 వార్డ్ మెంబర్స్ స్థానాలు ఏకగ్రీవం అయినట్లుగా జిల్లా ఎన్నికల సహాయ అధికారి, చౌటుప్పల్ ఎంపీడీవో సందీప్ కుమార్ తెలిపారు. కాగా మిగిలిన 23 గ్రామ పంచాయితీల సర్పంచ్ స్థానాలకు 59 మంది అభ్యర్థులు పోటీ పడుతుండగా 215 వార్డు మెంబర్స్ స్థానాలకు 517 మంది పోటీ పడుతున్నారు. పోటీలో ఉన్న సర్పంచ్ అభ్యర్థులకు, వార్డు మెంబర్స్ అభ్యర్థులకు గుర్తులను కేటాయించారు. ఎల్లగిరి గ్రామ సర్పంచ్ గా రిక్కల మహేందర్ రెడ్డి, ఎల్లంబావి గ్రామ సర్పంచిగా గంజి వనజ కృష్ణ, దామెర గ్రామ సర్పంచ్ గా సాతిరి శ్రీధర్ రావు లు ఏకగ్రీవం కాగా వారికి బుధవారం ఎన్నికల అధికారులు



ఎన్నికైనట్లుగా ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచులను కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందిస్తూ శాలువాలు కప్పి సన్మానించారు.

# ఓటును నోటుకు అమ్మకండి

**యువత ఓటే గ్రామ స్వరాజ్యం**

**: డా. ప్రవీణ్ పాలబిందెల పిలుపు**

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 10 (ప్రభాత వార్త)**



గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పెరుగుతున్న డబ్బు, మద్యం ప్రలోభాలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం అని రీసెర్చ్ ఫెలో డా. ప్రవీణ్ పాలబిందెల ఆందోళన వ్యక్తం చేశారు. ఈరోజు జరిగే సర్పంచ్ ఎన్నికల్లో యువత, విద్యావంతులు అవినీతికి లొంగకూడదని ఆయన సూచించారు."మీ ఓటు విలువ అపారమైనది.. దాన్ని నోటుకు అమ్మకండి. యువత ఓటు గ్రామ స్వరాజ్యానికి మూల స్తంభం. పల్లెలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది" అని డా. ప్రవీణ్ పిలుపునిచ్చారు.ఎన్నికల సమయంలో డబ్బు పంపిణీ, మద్యం సరఫరా వంటి అక్రమాలు కనిపిస్తే వెంటనే రిపోర్ట్ చేయాలని, సోషల్ మీడియాలో అవగాహన పెంచాలని యువతను కోరారు.

# ప్రజల హక్కులు కాపాడడానికే మానవ హక్కుల దినోత్సవం

**ప్రిన్సిపల్ రహత్ ఖానం**

**రామన్నపేట డిసెంబర్ 10 ప్రభాతవార్త**

ప్రపంచ ప్రజల హక్కులను కాపాడడం కోసమే ఐక్యరాజ్యసమితి డిసెంబర్ 10 ని మానవ హక్కుల దినోత్సవం గా ప్రకటించినట్లు ఇక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాహత్ ఖానం తెలిపారు. బుధవారం ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 1, 2, సామాజిక శాస్త్రాలు భాగాల ఆధ్వర్యంలో అంతర్ జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడారు. భారత పౌరులు స్వేచ్ఛగా వారి హక్కులను అనుభవించే అవకాశం భారత రాజ్యాంగం కల్పించిందని దానికి అనుగుణంగా ప్రభుత్వాలు మానవ హక్కులు కాపాడ డం చట్టాలు కూడా చేశాయని అన్నారు. ఇతరులు ఎవరు వ్యక్తుల హక్కులకు



భంగం కలిగించకుండా తమ హక్కులను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి .వెంకటేశ్వర్లరావు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎం .అనిత, పి. శ్రీనివాసులు, డాక్టర్ కిషన్, డాక్టర్ లక్ష్మీ ్మ నీలిమ, డాక్టర్ సునీత ,డాక్టర్ బ్రహ్మం ,డాక్టర్ రాచమల్ల శ్రీను, జి .నరేష్, ఏ. ఆంజనేయులు, రాధిక అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వైద్య విధాన పరిషత్తు రద్దుచేసి డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసును ఏర్పాటు చేయాలి.



**తుంగతుర్తి . డిసెంబర్10. ప్రభాతవా**

వైద్య విధాన పరిషత్ ను రద్దుచేసి డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసును ఏర్పాటు చేయాలని కోరుతూ తుంగతుర్తి ఏరియా ఆసుపత్రి ఆరోగ్య సిబ్బంది ఆర్ఎంఓ ఉపేందర్ కి వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ఆరోగ్య పరిరక్షణలో కీలక సేవలు అందిస్తున్నప్పటికీ వైద్య విధాన పరిషత్ ఉద్యోగులు లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు లేనందున నెలనెలా వేతనాలు ఆలస్యం కావడంతో పాటు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని సిబ్బంది కోరుతున్నారు. వైద్య విధాన పరిషత్తును రద్దుచేసి డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీస్ ఏర్పాటు చేసి ట్రెజరీ శాలరీ (జీతం) పరిధిలోకి తీసుకురావాలని వైద్య ఆరోగ్యశాఖ ఉన్నత అధికారులను కోరుతున్నట్లు తెలిపారు. గత ఏడాది క్రితం ప్రభుత్వానికి తమ సమస్యలను వివరించిన స్పందించడం లేదని అన్నారు. తమ ఆకాంక్షలను గుర్తించి వైద్య విధాన పరిషత్తు రద్దు చేయాలని కోరారు. సెకండరీ హెల్త్ సర్వీసును బలోపేతం చేయాలన్న ప్రభుత్వా నిర్ణయానికి అనుగుణంగా శాస్త్రీయంగా సిబ్బందికి ప్రతిపాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది కరుణాకర్ ,సువర్ణ ,నాగమణి ,అనిత ,నర్సింగ్ ఆఫీసర్ కవిత తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

**భువనగిరి రూరల్ డిసెంబర్ 9 ప్రభాతవార్త:**



బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,భువనగిరికి చెందిన వేముల అశోక్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా కార్యదర్శి మేడి కోటేష్,నల్లమాస వెంకటేశ్వర్లు,క్యాస శ్రీనివాస్ ,ఉడుత భాస్కర్, కలకొండ రాము ,కొల్లి చెలిమి మల్లికార్జున్ ,కానుకుంట్ల రమేష్ ,ఏర్పుల శివ ,వాస నర్సింగ్, గాయపాక పృథ్వీ ,ఎదగాని సంతోష్ మొగిలి పాక ప్రేమ్,సిలువేరు మహేష్,సిల్వర్ నరసింహ పాల్గొన్నారు.

# అధికార పార్టీ అభ్యర్థులకు ఓటేసి అభివృద్ధి పాటుపడాలి

**కుంభం కీర్తి రెడ్డి**



**భువనగిరి రూరల్ డిసెంబర్ 9 ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి పాటుపడాలని కుంభం కీర్తి రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం భువనగిరి మండలం ముస్తాలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గంటేపాక హేమలత పాండు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి,పసునాది ఏలెందర్ ,రమేష్,హరికృష్ణ, నరేష్,మహేందర్,స్వామి,నగేష్ తదితరులు పాల్గున్నారు.

# నేడే తొలి విడత పల్లె పోరు

## గ్రామ పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం
## తొలి విడతలో 172 పంచాయతీ స్థానాలకు ఎన్నికలు
## బరిలో 488 మంది సర్పంచ్ అభ్యర్థులు
## ఉత్కంఠత రేపుతున్న ఎన్నికల పోరు
## ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్

**ఖమ్మం డిసెంబర్ 10, ప్రభాత వార్త:**

ఖమ్మం జిల్లా తొలి విడత ఎన్నికల పోరుకు సర్వం సిద్ధమైంది. నేటి ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు ఎన్నికలు జరగనున్నాయి. అనంతరం కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమై తుది ఫలితాలు వెల్లడి కానున్నాయి. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో స్థానికంగా ఉత్కంఠకు తెర లేపుతున్నాయి. నేడు ఎన్నికలు జరిగే పంచాయతీలు ఇవే : తొలి విడత 7 మండలాల్లోని 172 గ్రామపంచాయతీలో 488 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీ పడుతుండగా, 1415 వార్డులకు గాను 3424 మంది వార్డు స్థానాలకు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. బోనకల్లు మండలంలో 21 గ్రామ సర్పంచు స్థానాలకు 47 మంది పోటీ పడుతుండగా, 197 వార్డులకు 427 మంది అభ్యర్థులు పోటీల్లో ఉన్నారు. ఈ మండలంలో ఒక సర్పంచ్ స్థానం అయింది. చింతకాని మండలంలో 24 గ్రామ పంచాయతీలకు జరిగే ఎన్నికలకు 66 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీ పడుతున్నారు. 206 వార్డు స్థానాలకు గాను 507 మంది అభ్యర్థులు పోటీల్లో ఉన్నారు. ఈ మండలంలో 2 సర్పంచి స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. గుణిజర్ల మండలంలో 27 గ్రామపంచాయతీ స్థానాలకు ఎన్నికల జరుగుతుండగా 73 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీలో నిలిచారు. 219 వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగుతుండగా ఈ పోటీల్లో 524 మంది ఎన్నికల బరిలో నిలిచారు. మధిర మండలంలో 25 గ్రామస్థానాలకు ఎన్నికలు జరుగుతుండగా 67 మంది సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. అదేవిధంగా 204 వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగుతుండగా 468 మంది వార్డు అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఈ మండలంలో ఇప్పటికే రెండు సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. రఘునాధపాలెం మండలంలో ఐదు సర్పంచ్ స్థానాలు ఇప్పటికే ఏకగ్రీవం కాక మరో 32 సర్పంచ్ స్థానాలకు 111 మంది అభ్యర్థులు పోటీల్లో ఉన్నారు. 257 వార్డు స్థానాలకు 640 మంది పోటీల్లో నిలిచారు. వైరా మండలంలో ఇప్పటికే నాలుగు సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం కాగా, మరో 18 గ్రామ పంచాయతీలకు జరిగే ఎన్నికలలో 54 మంది సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. 156 వార్డు స్థానాలకు జరిగే ఎన్నికలలో 392 మంది పోటీ పడుతున్నారు. ఎర్రుపాలెం మండలంలో ఆరు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా, 25 గ్రామపంచాయతీలకు జరిగే ఎన్నికలలో 70 మంది సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు.

ఈ మండలంలోని 176 వార్డు స్థానాలకు జరిగే ఎన్నికల పోరులో 466 మంది అభ్యర్థులు తమ భవితవ్యం నేడు తేలనుంది. తొలి విడత లో మొత్తం ఏడు మండలాలలో 192 గ్రామాల్లో ఉండగా ఇప్పటికే 20 గ్రామాలుఏకగ్రీవంగా నిలిచాయి. 172 గ్రామాలకు జరిగే ఎన్నికల్లో 488 సర్పంచ్ అభ్యర్థులు పోటీలో నిలిచారు. 1415 వార్డులలో 3424 మంది అభ్యర్థులు వాటి స్థానాల్లో ఎన్నికల బరిలో నిలిచారు. గ్రామాల్లో గత కొన్ని రోజులుగా కొనసాగిన ప్రచారం హోరాహోరీగా సాగింది. అభ్యర్థుల దూకుడు, పార్టీల అంతర్గత రాజకీయాలు ఇవన్నీ కలిసి నేడు జరిగే పంచాయతీ ఎన్నికలను మరింత ప్రతిష్టాత్మకంగా మార్చాయి. ఎన్నికల కోసం అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. పోలింగ్ కేంద్రాలు ఉదయం 7 గంటలకు తెరుచుకోనున్నాయి. భద్రత కోసం ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామంలో నియంత్రణ గదులు ఏర్పాటు చేసి పర్యవేక్షణను కట్టుదిట్టం చేశారు. భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంఖమ్మం జిల్లాలో మొత్తం పోలింగ్ బూత్‌లకు భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామాల్లో పొత్తుల రాజకీయాలు, స్థానిక విభేదాలు, వర్గ పోట్లాటలు ఉండటంతో ఏ చిన్న ఉద్రిక్తత కూడా పెద్ద సమస్యగా మారే అవకాశం ఉందని అధికారులు జాగ్రత్తపడుతున్నారు. ఎన్నికలు శాంతి భద్రతలు భంగం కలగకుండా పోలీస్ బలగాలు గ్రామాలలో పెద్ద ఎత్తున మొహరించాయి. మొబైల్ పార్టీలు, స్ట్రైకింగ్ ఫోర్సులు, ప్రత్యేక ర్యాపిడ్ యాక్షన్ టీంలను సిద్ధంగా ఉంచారు. గ్రామాల్లో ఉత్కంఠగ్రామ పంచాయతీ ఎన్నికలు పల్లె ప్రజలకు ఎప్పుడూ ప్రత్యేకమే. గ్రామ అభివృద్ధి, పథకాల అమలు, స్థానిక సమస్యల పరిష్కారం అన్నీ పంచాయతీనే ఆధారపడటం వల్ల ప్రజలు ఓటు వేయడాన్ని తమ వ్యక్తిగత బాధ్యతగా భావిస్తారు.

దీంతో, ఖమ్మం జిల్లాలోని చాలా గ్రామాల్లో పోలింగ్ శాతం అధికంగా ఉండే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఉదయాన్నే పొలాలకు వెళ్లే వారు కూడా ముందుగా తన ఓటు వేసి వెళ్దామనే ఉద్దేశంతో సిద్ధమై ఉన్నారు. పెద్దలు, యువకులు, మహిళలు అందరిలోనూ ఎన్నికల రోజు ఒక పండగలా కనిపిస్తోంది. అభ్యర్థుల ఆందోళన చివరి నిమిషం ప్రయత్నాలుఎన్నికల నిబంధనల ప్రకారం అభ్యర్థులు మాత్రం తమ తమ ఇళ్ల వద్ద, గ్రామ వీధుల్లో నిలబడి ఓటర్లకు పలకరింపులు చేస్తూ చివరి నిమిషపు హడావుడి చేయనున్నారు. ఓటర్ల ఇళ్ల వద్దకు వెళ్లి మద్దతు ఇవ్వాలన్ని అభ్యర్థిస్తున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో తాగునీరు, షెడ్లు, వీల్‌చైర్ సౌకర్యాలు, ప్రత్యేక లైన్లు వంటి అన్ని ప్రాథమిక సదుపాయాలు కల్పించారు. క్యూ లైన్లు, బూత్‌లలో సింగిల్ ఎంట్రీఎగ్జిట్ మార్గాలు, సీసీటీవీ పర్యవేక్షణ ఏర్పాట్లు ప్రతీ బూత్‌లో అమల్లోకి తెచ్చారు. ముసలివారు, దివ్యాంగులకు ప్రత్యేక సహాయక బృందాలు ఏర్పాటయ్యాయి. ఖమ్మం జిల్లాలో ఎన్నికల హోరాహోరీఖమ్మంలో కొన్ని పంచాయతీలు ఈసారి విశేషంగా గుర్తింపు పొందాయి. గ్రామాల్లో వర్గాల మధ్య పోటీ ఎక్కువగా ఉండటం, ప్రతిష్టాత్మకం కానున్నాయి. ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా కొనసాగులు ఉన్నాయి అభ్యర్థుల మధ్య పోటీ హోరా హోరీగా తలపడనున్నారు. కాంగ్రెస్ అధికార పార్టీ, బి ఆర్ ఎస్, సిపిఐ ,సిపిఎం, బిజెపి, న్యూ డెమోక్రసీ ఇతర స్వతంత్ర అభ్యర్థులు పోటీల్లో ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు పొత్తులు విచిత్రాలుగా మారాయి. ఖమ్మం జిల్లాలో ఈసారి అనేక గ్రామాల్లో పోటీ గట్టి కావడంతో, ఓటర్ల ఒక్కో ఓటు కీలకమవుతుంది. ప్రజలు తమ గ్రామాభివృద్ధి దృష్టిలో పెట్టుకుని ఓటు వేసే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది. నేడే జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలు ఖమ్మం జిల్లాకు అత్యంత కీలకం. గ్రామీణ ప్రజాస్వామ్యానికి పునాది అయిన ఈ ఎన్నికలను శాంతియుతం, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు. ప్రజల ఉత్సాహం, అభ్యర్థుల విశ్వాసం, అధికారుల ఏర్పాట్లు, ఇవన్నీ కలిపి మొత్తం జిల్లా ఎన్నికల రంగంలో ఒక పండుగ వాతావరణాన్ని సృష్టించాయి.

గ్రామ ప్రజల ఆశలు నెరవేర్చే నాయకులు ఎవరో అనేది మరికొన్ని గంటల్లో తేలిపోనుంది. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంచారు. సాయంత్రం ఫలితాలు వెల్లడి అవుతున్న తరుణంలో ఎటువంటి ర్యాలీలకు సభలు, సమావేశాలకు అనుమతులు లేవు. ఎటువంటి కవ్వింపు చర్యలకు పాల్పడకుండా స్నేహ భావంతో ప్రతి ఒక్కరూ కలిసి ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా అవసరం. ఈరోజు ఎన్నికలు వస్తూ ఉంటాయి పోతూ ఉంటాయి. గొడవలకు వెళితే అవి కక్షలకు తావిస్తాయి. అటువంటి అంశాలకు వెళ్లకుండా కుటుంబ సభ్యులతో ఎల్లకాలం కలిసి ఉండేవిధంగా తమ ఓటు హక్కును వినియోగించుకొని స్నేహభావంతో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

---

## మరో రెండు విడతలపై తొలి ఫలితాల ప్రభావం..
## తారుమారు కానున్న పార్టీల లెక్కలు

## గెలుపెవరిది..!!

**... కొత్తగూడెం డిసెంబర్ 10 ప్రభాతవార్త :**

పంచాయతీ ఎన్నికల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉండి తొలి విడత ఎన్నికలు జరగనున్న పంచాయతీలో విస్తృత ప్రచారం నిర్వహించుకున్నారు ప్రచారపర్వం ముగిసింది ఎన్నికల పర్వం గురువారం ఉదయం ప్రారంభం కానుంది మధ్యాహ్న వరకు పోలింగ్ ఆ తర్వాత కౌంటింగ్ సాయంత్రంలోపు ఫలితాలు ఇవన్నీ బాగున్నాయి కానీ అసలు కథ ఇప్పుడే మొదలుకానిందని పలువురు చర్చించుకుంటున్నారు ఎందుకంటే తొలి విడుదల వచ్చే ఫలితాలు మిగిలిన రెండు మూడు విడుదలపై భారీ ప్రభావం చూపనున్నట్లు రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు పంచాయతీ ప్రజల తీర్పు ఏ పార్టీ వైపు ఉంది అనేది తొలి విడుదల స్పష్టం కానున్నట్లు అవగతమవుతోంది. తారుమారు కానున్న పార్టీల లెక్కలు... ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీతోపాటు ప్రతిపక్ష పార్టీలు కచ్చితంగా తాము పంచాయతీ ఎన్నికల్లో పార్టీ జెండా ఎగరవేస్తామని ప్రజల మద్దతు తమకే ఉందని చెప్పుకుంటూ ఓటర్లను కలిసి ప్రచారం చేసిన వారంతా ఎన్నికల వైపు ఆసక్తిగా చూస్తున్నట్లు తెలుస్తోంది ఎందుకంటే తొలి విడత పోలింగ్ జరిగిన తర్వాత వచ్చే ఫలితాలు కచ్చితంగా రెండు మూడు విడుదలపై పడనున్నట్లు తెలుస్తోంది ఎందుకంటే తొలివర్తలో ఎక్కువ స్థానాలు ఏ పార్టీ గెలుచుకుంటుందో రెండు మూడు స్థానాల్లో కూడా ప్రజలు వాటిని బెలూన్ వేసుకొని ఆ పార్టీలకే పట్టం కట్టేలా యోచిస్తున్నట్లు తెలుస్తోంది. గెలుపు ఎవరిది...? ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన పంచాయతీ ఎన్నికల సమయంలో రాని వచ్చింది. ఈనెల 11న తొలి విడత 14న రెండవ విడత 17వ తేదీన మూడవ విడత ఎన్నికలు జరగనున్నాయి అయితే మిగిలిన రెండు విడుదల కంటే తొలి విడతలో జరిగే ఎన్నికల ఫలితాలపైనే అందరి దృష్టి పడింది తొలి విడతలో ఏ పార్టీ ఎక్కువ స్థానాలు గెలుచుకుంటుంది అధికార పార్టీకే పట్టం కడతారా లేక ప్రజలు మార్పు కోరుకొని ఇతర పార్టీలను కూడా గెలిపించి తీరుతారా అనే యువచనలో ఉన్నారు ఏది ఏమైనా తొలి విడుదల వచ్చి ఎన్నికల ఫలితాలు పంచాయతీ ఎన్నికల లెక్కలు తారుమారు చేసి రాజకీయ పార్టీలకు చుక్కలు చూపించి ఇలా ఉంటాయా లేదా అభ్యర్థులు ఆశించిన మేరకు ప్రజలు ఓటు హక్కును వేసి గెలిపిస్తారా అనే విషయాలు తొలివిడత ఫలితాలపై ఆధారపడి ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.

---

## పంచాయతీ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు: అడిషనల్ డీసీపీ

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.**



గురువారం జరగనున్న మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఖచ్చితమైన ప్రణాళికతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు అడిషనల్ డీసీపీ లా అర్డర్ ప్రసాద్ రావు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు రఘునాధపాలెం మండలం గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ బందోబస్తు, రూట్ మొబైల్ బందోబస్త్, పోలింగ్ స్టేషన్ బందోబస్త్ సిబ్బంది యొక్క విధివిధానాలపై అవగాహన కార్యక్రమాన్ని రఘునాధపాలెం పోలీస్ స్టేషన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ముందస్తు భద్రత ఏర్పాట్లతో ఏ చిన్న సంఘటనకు అస్కారం లేకుండా ఏర్పాటు చేసిన బందోబస్త్ నేపథ్యంలో పోలీస్ సిబ్బందికి అప్పగించిన భాద్యతలు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల పర్యవేక్షణ అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా ఎన్నికల బందోబస్త్ ను విజయవంతం చేయాలని సూచించారు. శాంతి భద్రతల దృశ్య ఎన్నికల ఫలితాలు వెల్లడించిన అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు అనుమతులు లేదని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ని ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. గ్రామాలలో ఏదైనా ఘర్షణ వాతావరణం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి, టౌన్ ఏసీపీ రమణమూర్తి, సిఐ ఉస్మాన్ షరీఫ్ పాల్గొన్నారు

---

## శివన్నగూడెంలో ప్రజాధరణ పొందుతున్న రాపోలు యాదగిరి

**మర్రిగూడ, 10డిసెంబర్, ప్రభాతవార్త:**



శివన్నగూడెం గ్రామంలో ఈసారి పంచాయతీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రాపోలు యాదగిరికు ప్రజాదరణ భారీగా పెరుగుతోంది. గ్రామస్తులు అభ్యర్థిని స్వాగతిస్తూ ఉన్నారు. ఆయన అంకితభావంతో అభివృద్ధి పనులు చేస్తున్న తీరు, ప్రజలతో మమేకంగా మెలగడం, అనుక్షణం అందుబాటులో ఉండడంతో ప్రజలు యాదగిరిని ఆదరిస్తున్నట్లు తెలుస్తోంది. ఈసారి గ్రామ అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేయగల అభ్యర్థిగా రాపోలు యాదగిరి అంటూ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దీంతో శివన్నగూడెంలో ఎన్నికల వాతావరణం కాంగ్రెస్ అభ్యర్థి వైపు మొగ్గుచూపుతున్నట్లుగా ఉన్నది.

## ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**తుంగతుర్తి . డిసెంబర్ 10.ప్రభాతవార్త..**

జరుగుతున్న స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల నిర్వహణలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అన్ని శాఖల అధికారులసమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం తొలి విడత ఎన్నికలకు సంబంధించి తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో పోలింగ్ నిర్వహణకు అవసరమైన సామాగ్రిని ప్రొసీడింగ్ అధికారులు ఇతర సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో అందజేసి తగు సూచనలు చేశారు. నేటి ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించి మధ్యాహ్నం ఒంటిగంటకు పూర్తి చేయగా రెండు గంటల నుండి కౌంటింగ్ మొదలవుతుందని తెలిపారు..ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించుకునేలా వాతావరణం ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన ఏ చిన్న అనుమానం వచ్చినా వెంటనే



చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు.పోలింగ్ స్టేషన్ల వద్ద తగిన పోలీసు బందోబస్తు, సీసీ కెమెరాలు, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత శాఖలకు సూచించారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే విధంగా ఎన్నికలు పూర్తిగా సజావుగా జరిగేలా చర్యలు కొనసాగుతాయని అన్నారు. ఆయనతోపాటు తహసిల్దార్ దయానందం ఎంపీడీవో శేషు కుమార్ ఉన్నారు.

## ఓటింగ్‌కి కలెక్టర్ పవార్ కీలక సూచనలు

**జాజిరెడ్డిగూడెం, డిసెంబర్ 10 (ప్రభాత వార్త):**

జిల్లాలో జరుగుతున్న స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలను ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పూర్తి నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. అర్వపల్లి శ్రీరామ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో జాజిరెడ్డిగూడెం మండలానికి చెందిన 17 గ్రామపంచాయతీల ప్రిసైడింగ్ అధికారులు, ఒపిఓలకు పోలింగ్ నిర్వహణపై కీలక సూచనలు అందజేశారు. పోలింగ్‌కు అవసరమైన సామాగ్రిని డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో స్వయంగా పరిశీలించి సంబంధిత సిబ్బందికి అందజేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని, ప్రతి ఓటరు భయభ్రాంతిలేకుండా స్వేచ్ఛగా తమ ఓటును వినియోగించుకునే వాతావరణాన్ని ఏర్పాటు చేశామని, పోలింగ్‌ను పూర్తిగా నిష్పక్షపాతంగా నిర్వహించడం సిబ్బంది ప్రధాన బాధ్యత అని కలెక్టర్ పవార్ పేర్కొన్నారు. పోలింగ్ ఉదయం 7 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 1 గంటకు ముగిసేలా, కౌంటింగ్ మధ్యాహ్నం 2 గంటల నుండి



ప్రారంభమయ్యేలా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ప్రతి గ్రామపంచాయతీకి ఒక ఆర్‌ఓ, ప్రతి వార్డుకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై చిన్న అనుమానం వచ్చినా వెంటనే చర్యలు తీసుకుంటామని, పోలింగ్ కేంద్రాల్లో పోలీసు బందోబస్తు, సీసీ కెమెరాలు, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయా శాఖలకు ఆదేశించారు. సున్నితమైన కేంద్రాల పర్యవేక్షణ, మోడల్ కోడ్ అమలు, శాంతిభద్రత ఏర్పాట్లపై సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో ఝాన్సీ, ఎంపీవో గోపీ, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలకు పాల్పడవద్దు

విజిలెన్స్ అధికారి ఎస్కే గౌస్

రామన్నపేట, డిసెంబర్ 10 ప్రభాతవార్త



ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి అవకతవకలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని విజిలెన్స్ అధికారి ఎస్కే గౌస్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని నిర్ణముల, శోభనాద్రిపురం గ్రామాల్లోని ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను విజిలెన్స్ బృందంతో కలిసి వారు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తూనికల్లో తేడాలు వస్తే దానికి ఆ కేంద్రం బాధ్యులే బాధ్యత వహించాల్సి ఉంటుందని వారిపై చర్యలు తప్పవని తెలిపారు. ఆయన వెంట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మనోహర్, జిల్లా తూనికల కొలతల అధికారి కె వెంకటేశ్వర్లు ఉన్నారు.

## ఎన్నికల పోరుకు అంతా సిద్ధం

**.తిరుమలగిరి డిసెంబర్ 10 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలంలోని గ్రామపంచాయతీ ఎన్నికల కు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు నేడు జరిగే ఎన్నికలు 13 గ్రామపంచాయతీలు 108 వార్డులు 108 పోలింగ్ బూతులు ఏర్పాటు చేశారు ఈ ఏర్పాట్లు తిరుమలగిరి ఎంపీడీవో లాజర్ పరిరక్షణలో నిర్వహిస్తున్నారు ఈ ఎన్నికలలో నిర్మాణంలో 132 మంది ఓపిఓలు 3 జోనల్ ఆఫీసర్లు 9 రూట్లు ఏర్పాట్లు చేశారు నేడు జరిగే ఎన్నికలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ వారు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు ఒక్క డీఎస్పీ ఒక సీఐ ముగ్గురు ఎస్ఐలు ఐదుగురు ఏఎస్ఐలు ఐదుగురు హెడ్ కానిస్టేబుల్ 70 మంది కానిస్టేబుళ్లు హోంగార్డ్స్ పాల్గొన్నవారు. ఇప్పటికే ఆయా పోలింగ్ కేంద్రాలలో రిటైనింగ్ అధికారులు సిబ్బంది చేరుకున్నారు.

# జిల్లాలో ఊపందుకున్న ధాన్యం కొనుగోలు

**చివరి దశకు చేరుకుంటున్న తూకాలు**

**యాదాద్రి జిల్లాలో 136 కొనుగోలు కేంద్రాలు మూసివేత**

**ఇప్పటికే 2 లక్షల 75వేల332 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు తరలింపు**

**రైతుల ఖాతాలో 594.79 కోట్లు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

జిల్లాలో ఈ సీజన్ ధాన్యం కొనుగోళ్లు వేగంగా సాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించే దిశగా యాదాద్రి జిల్లా పర్చేజ్ సెంటర్లు పనిచేస్తున్నాయి. పూకం వేసిన ధాన్యాన్ని రవాణా, చెల్లింపుల ప్రక్రియలో ఎక్కడా ఇబ్బందులు రాకుండా అధికారులు ప్రతీ దశను క్షుణ్ణంగా పర్యవేక్షి స్తున్నారు.

**కొనుగోళ్లు ఊపందుకున్న కొనుగోళ్లు..**

సీజన్‌లో ధాన్యం తూకాలు చివరి దశకు చేరుకోవడంతో పలు కేంద్రాలు ఇప్పటికే తమ కార్యకలాపాలను ముగించాయి. రైతులు కూడా ఆలస్యం లేకుండా తమ ఉత్తమ నాణ్యత ధాన్యాన్ని కేంద్రాలకు తరలించడం వల్ల రికార్డు స్థాయిలో కొనుగోళ్లు నమోదయ్యాయి. ఇదిలా ఉంటే జిల్లాలో 330 ధాన్యం కొనుగోలు కేంద్రాలనుఏర్పాటు చేస్తే అందులో 194 కొనుగోలు కేంద్రాల ద్వారా 38 417 మంది రైతుల నుంచి సుమారుగా 2,75,332 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఖరీదు చేశారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని అమ్ముకున్న రైతులకు ఇప్పటివరకు 594.79 కోట్ల విలువ చేసే నగదును రైతుల ఖాతాల్లో జమ చేశారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు నిమిత్తం 330 కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తే ధాన్యం కొనుగోళ్లు పూర్తి కావడంతో జిల్లాలో 136 పర్చేజ్ సెంటర్లు ఇప్పటికే మూసి వేశారు.వరి రాక తగ్గిపోవడంతో అన్ని ప్రధాన కేంద్రాలు తమ కొనుగోలు ప్రక్రియను ముగించి తూకాల రిజిస్టర్లను క్లోజ్ చేశాయి. ఇంకా కొన్ని మెరుగైన ధాన్యం రాక కొనసాగుతున్న గ్రామాల్లో మాత్రమే కొనుగోళ్లు కొనసాగుతున్నాయి.



**లక్ష్యాలు అధిగమించిన అధికారులు..**

.సీజన్ ప్రారంభంలో వ్యవసాయ శాఖ, సివిల్ సప్లైస్ విభాగాలు కలిసి రూపొందించిన కార్యాచరణ ప్రకారం నిర్ణయించిన లక్ష్యాలను మించి వరి రాక నమోదు అవటం జిల్లాలో పండుగ వాతావరణాన్ని సృష్టించింది.ఇప్పటివరకు మిల్లర్లకు 2,75,332 మెట్రిక్ టన్నుల ధాన్యం తరలింపు పూర్తి చేస్తారు.రైతులకు చెల్లింపుల్లో ఆలస్యం లేకుండా ఫైనాన్స్ విభాగంతో సమన్వయం చేస్తూ డీజీలు అధికారులు పర్యవేక్షి ంచినట్లు సమాచారం. సుమారుగా ఇప్పటివరకు రూ.594.79 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశారు.చెల్లింపుల వివరాలను రోజువారీగా పరిశీలిస్తున్న ప్రత్యేక మానిటరింగ్ సెల్ నిరంతరం పర్యవేక్షి ంచారు.మిగిలిన చిన్న కేంద్రాల్లో మిగిలిన ధాన్యం తూకాలను త్వరలోనే పూర్తి చేయాలనే ఆదేశాలు జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు, జి వీరారెడ్డిలు క్షేత్రస్థాయి అధికారులకు జారీ చేస్తూ నిరంతరం పర్యవేక్షణ చేస్తుండడంతో ఎక్కడ ఎటువంటి ఆవ్నాతరాలు తలెత్తకుండా సజావుగా కొనుగోళ్లు కొనసాగుతున్నాయి.చెల్లింపులు వేగంగా రావడం, తరలింపులో ఎలాంటి జాప్యం లేకపోవడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సీజన్‌లో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అధికారులు సమర్థంగా అమలు చేశారని వారు తెలిపారు.

## బస్సులలో మహారధి

**తిరుమలగిరి డిసెంబర్ 10 ప్రభాతవార్త**

నేడు స్థానిక సంస్థలు సర్పంచ్ ఎలక్షన్లు జరుగుతున్న తరుణంలో బస్సు లలో మహారధిగా ఏర్పడింది పట్టణము నుండి స్థానిక సంస్థల్లో ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకోవడానికి గ్రామాలకు చేరుకుంటున్నారు ఇదే క్రమంలో తిరుమలగిరి తెలంగాణ చౌరస్తాలో బస్సు లలో ఎక్కడానికి సీట్లు లేకుండా నిలబడి వెళ్తున్నారు స్థానిక సంస్థలు జరుగుతున్న తరుణంలో ఓటర్లను రప్పించడానికి అభ్యర్థులు నానా విధాలుగా ప్రయత్నం చేస్తున్న క్రమంలో కొంతమంది మా గ్రామం అభివృద్ధి చెందాలని స్వచ్ఛందంగా ఈ విధంగా గ్రామాలకు వెళ్తున్నారు బస్సు లలో కనీసం కూర్చోవడానికి నిలబడడానికి చోటు లేకుండా వెళ్తున్నారు.



విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
నల్లగొండ జిల్లా : దేవరకొండ, మునుగోడు,
కేతుపల్లి, శాలిగౌరారం, నల్లగొండ, కన్నెగల్,
సూర్యాపేట జిల్లా : పెన్‌పహాడ్, అనంతగిరి, పాలకవీడు,
ఆత్మకూర్ ఎస్
వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364